గురువారం 11 జూన్ 2026
https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## కర్నూలు పశ్చిమ ప్రాంతంపై శ్రద్ధ పెట్టండి

సాగు, తాగునీటి సమస్య రానీయొద్దు

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల

- వివరాలు 6 లో..



## అమరావతికి రక్షణ కవచం

రాజధాని అమరావతిని దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక నగరంగా మార్చాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పంలో మరో ముందడుగు పడింది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ పునర్నిర్మాణానికి ప్రత్యేక ప్యాకేజీలతో పాటు మౌలిక వసతుల కల్పనపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ క్రమంలో రాష్ట్ర సచివాలయం, హైకోర్టులతో పాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన అన్ని రకాల విభాగాల ప్రాంతీయ కార్యాలయాలు కూడా అమరావతిలోనే ఉంటే ఎలా ఉంటుందనే ఆలోచనను చంద్రబాబు ప్రధాని మోదీ ముందు ఉంచారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఫలితంగా అమరావతిలో భారీ ఎత్తున 'కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల సముదాయం' ఏర్పాటుకు కేంద్రమంత్రివర్గ సమావేశంలో అధికారికంగా ఆమోద ముద్ర వేశారు. దీంతో ఒకప్పుడు కేవలం గ్రామీణ ప్రాంతంగా ఉన్న అమరావతి.. ఇప్పుడు రాష్ట్ర పరిపాలనా కేంద్రంగానే కాకుండా కేంద్ర ప్రభుత్వ పట్టుకొమ్మగా కూడా మారబోతోంది.

### *చంద్రబాబు భావోద్వేగ ట్వీట్*

కేంద్రం నుంచి అధికారిక ప్రకటన రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ప్రధాని నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "ఆధునిక, సుస్థిర ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం అమరావతి పునర్నిర్మాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయి. ఏపీ అభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.

### అమరావతి అభివృద్ధిలో

## మరో కీలక మైలురాయి

- రూ.2,534 కోట్లతో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు
- ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణం
- 2018 ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోద ముద్ర
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

7

## దేశానికి దిక్సూచి... నవకల్పనలకు ప్రేరణ

# ప్రధాని నరేంద్ర మోదీ

### ప్రపంచ దేశాల్లో భారత్ గౌరవాన్ని పెంచారు

### ఎన్డీయే భాగస్వామ్యపక్షాల సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు

దేశాభివృద్ధి కోసం నిరంతరం పరితపించే నేత... ప్రపంచ వేదికలపై భారత్ గౌరవాన్ని పెంచిన మహా నాయకుడు... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్లాఘించారు. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం జరిగిన ఎన్డీఏ భాగస్వామ్యపక్షాల సమావేశంలో ఆయన తన ప్రసంగంతో కరతాళ ధ్వనులు కురిపించారు. ప్రధానిగా 12 ఏళ్ల అప్రతిహత పాలన పూర్తి చేసుకున్న ప్రధాన నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి దిక్సూచి... నవకల్పనలకు ప్రేరణ మోదీ అని కొనియాడారు. రాష్ట్రాల అభ్యున్నతికి, ముఖ్యంగా ఏపీ పునర్నిర్మాణానికి కేంద్రం అందిస్తున్న సంపూర్ణ మద్దతుకు ప్రధాని కి ధన్యవాదాలు తెలిపారు. "ఎన్డీఏ ఏర్పడింది కేవలం ఎన్నికల కోసమో, అధికారం కోసమో కాదు.. కేవలం దేశ ప్రయోజనాల కోసం, జాతీయ అజెండాతోనే ముందుకు సాగుతోంది" అని స్పష్టం చేశారు. బిహార్, అసోం, పుదుచ్చేరిల్లో సాధించిన వరుస విజయాలే ఎన్డీఏ సుపరిపాలనకు ప్రజలు



ఇచ్చిన తిరుగులేని తీర్పు అని... త్వరలోనే బెంగాల్ సైతం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రాచీన జ్ఞానం, డిజిటల్ విప్లవం, నవకల్పనల సమన్వయంతో.. ప్రతి భారతీయుడి మనోభావాలు తెలిసిన మోదీ నాయకత్వంలో భారతదేశం విశ్వ గురువుగా ఎదుగుతోందన్నారు.

2

## సబ్ స్టేషన్లను త్వరగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో విద్యుత్‌కు అంతరాయం కలగరాదు



- అత్యవసర సేవల విభాగాలకు భూగర్భ కేబులింగ్
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

- వివరాలు 5 లో..

## వేడుకగా బాలయ్య జన్మదినం

- ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు
- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

6



### విశాఖలో గొడ్డలి పార్టీ

## శవ రాజకీయాలు



4

- జగన్‌రెడ్డి దుష్ప్రచారాన్ని ప్రజలు గమనించారు
- బాధితులకు కూటమి భరోసా కల్పించింది
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించింది కూటమి ప్రభుత్వమే

- ప్రమాదం జరిగిన వెంటనే స్పందించాం
- నేడు రప్పారప్పా బ్యాచ్ వచ్చి డ్రామాలు ఆడుతున్నాయి
- స్టీల్ ప్లాంట్ పేరెత్తే అర్హత జగన్‌రెడ్డికి లేదు
- హోం మంత్రి వంగలపూడి అనిత

3



### వైజాగ్ స్టీల్ ప్లాంట్ అమ్మేయాలన్న

## నీచుడు జగన్‌రెడ్డి



7

- జరిగిన ప్రమాదంపై కూడా రాజకీయం సిగ్గుచేటు
- వెన్నుపోటు, గొడ్డలి వేటులకు బ్రాండ్ అంబాసిడర్
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

చైతన్యరథం



# దేశానికి దిక్సూచి... నవకల్పనలకు ప్రేరణ ప్రధాని నరేంద్ర మోదీ

- ప్రపంచ దేశాల్లో భారత్ గౌరవాన్ని పెంచారు
- ఎన్డీయే భాగస్వామ్యపక్షాల సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు

న్యూఢిల్లీ: సరైన సమయంలో, సరైన స్థానంలో, దేశానికి లభించిన సరైన నాయకుడు నరేంద్ర మోదీ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్లాఘించారు. ప్రతి అంతర్జాతీయ సర్వేలోనూ మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా నిలుస్తున్నారని, నేడు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులకు లభిస్తున్న గౌరవానికి ఆయన నాయకత్వమే కారణమన్నారు. మోదీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచంలోనే నెం.1 ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆకాంక్షిస్తూ..2047 నాటికి 'వికసిత్ భారత్' నిర్మాణ సంకల్పం తప్పకుండా నెరవేరుతుందన్నారు. న్యూఢిల్లీలో బుధవారం జరిగిన ఎన్డీయే భాగస్వామ్యపక్షాల కీలక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మోదీ 12 సంవత్సరాల సుదీర్ఘ, విజయవంతమైన పాలనను పూర్తి చేసుకుని దేశ చరిత్రలోనే అత్యంత ఎక్కువ కాలం ప్రధానిగా సేవలందించిన నేతగా నిలవడంపై చంద్రబాబు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవ సభలో ప్రధాని మోదీ సమర్థవంతమైన పాలనను కొనియాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'కృతజ్ఞతా తీర్మానాన్ని' ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని సీఎం ప్రకటించారు.

## 'నేషన్ ఫస్ట్' అజెండాతోనే మోదీ ప్రయాణం

సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రధాని మోదీ నాయకత్వ ప్రతిభను, పరిపాలనా సామర్థ్యాన్ని ఆకాశానికెత్తారు. "నరేంద్ర మోదీ అతిపెద్ద బలం ఏమిటంటే.. ఆయన ఒకవైపు దేశానికి స్థిరత్వాన్ని ఇచ్చే దిక్సూచిగా (Anchor) ఉంటూనే, మరోవైపు కొత్త ఆలోచనలకు, నవకల్పనలకు (Innovator) ప్రేరణగా నిలుస్తున్నారు. మనమందరం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవలసిన ఏకైక అజెండా 'నేషన్ ఫస్ట్' (దేశమే ప్రథమం) అనే సిద్ధాంతంతోనే ఆయన పని చేస్తున్నారు" అని కొనియాడారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి ప్రధాని పదవి వరకు గత 25 ఏళ్లుగా మోదీ నిరంతరం ప్రజా సేవలోనే ఉన్నారని గుర్తు చేశారు. మోదీ ఎప్పుడూ అలసిపోరని, నిత్యం ఉత్సాహంగా ఉంటూ తోటివారిలో స్ఫూర్తి నింపుతారని కొనియాడారు. ప్రపంచంలోని ఏ అగ్రనేతతో నైనా మోదీ సమానంగా నిలబడగలరని, ఇది దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. గత 12 ఏళ్ల మోదీ పాలనలో దేశంలో వచ్చిన అతి పెద్ద మార్పు 'భారతీయత పునరుజ్జీవం పొందడం' అని, ప్రాచీన జ్ఞానం-డిజిటల్ పరిపాలనల సమన్వయమే నూతన భారత బలంగా మారిందని స్పష్టం చేశారు.



## ఆర్థిక సంక్షోభంలోనూ స్థిరత్వం.. ఏపీ అభివృద్ధికి మద్దతు

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, సరఫరా వ్యవస్థల అంతరాయం, ఇంధన మార్కెట్ల అస్థిరత, ఆర్థిక మందగమనం వంటి అనేక సవాళ్లు ఉన్నప్పటికీ... మోదీ సమర్థత వల్ల భారతదేశంలో ద్రవ్యోల్బణం సుమారు 3.5శాతం వద్దే నియంత్రణలో కొనసాగుతోందని చంద్రబాబు అభినందించారు. దేశాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూనే ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి, రాష్ట్ర అభ్యున్నతికి సంపూర్ణ మద్దతుగా నిలిచినందుకు ప్రధానికి సీఎం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల కోసం కాదు... దేశం కోసం ఏర్పడిన కూటమి 'ఎన్డీయే'

రాజకీయ కూటములు సాధారణంగా కేవలం ఎన్నికల కోసమే ఏర్పడతాయని కానీ ఎన్డీయే కూటమి అధికారం కోసం కాకుండా కేవలం 'దేశ ప్రయోజనాల కోసం' ఏర్పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 స్థానాలకు గాను 202 స్థానాల్లో కూటమి సాధించిన విజయం, అసోం, పుదుచ్చేరిల్లో వరుస గెలుపులే ఇందుకు నిదర్శనమన్నారు. ఇవి కేవలం ఎన్నికల ఫలితాలు కావు, సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని అభివర్ణించారు. ఒకప్పుడు వెనుకబడిపోయిన బెంగాల్, తాజాగా అక్కడ వచ్చిన మార్పులతో మారుతున్న భారత ఆకాంక్షలకు అనుగుణంగా మళ్లీ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అత్యుత్తమ రాజకీయవేత్తల్లో మోదీ ఒకరు..

వ్యవస్థను పారదర్శకంగా, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రధాని తీర్చిదిద్దుతున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ప్రతి భారతీయుడి మనోభావాలను అర్థం చేసుకున్న నాయకుడు ప్రధాని మోదీ అని కొనియాడారు. మన కాలంలో అత్యుత్తమ రాజకీయవేత్తల్లో ఆయనఒకరని ఉద్ఘాటించారు. ప్రపంచ మార్పులో భారత్ భాగస్వామినే కాదని... దిశానిర్దేశం చేసే దేశంగా ఎదుగుతోందని చంద్రబాబు పేర్కొన్నారు.



## పద్మభూషణుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): 'సినీ వినీలాకాశంలో ఐదు దశాబ్దాలుగా ధ్రువతారగా వెలుగొందుతున్నారు... మాతృమూర్తి పేరుతో నెలకొల్పిన బసవతారకం ఇండో-అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా అశేష జనానికి ఆపన్నహస్తం అందిస్తున్నారు... శాసనసభ్యునిగా హిందూపురం ప్రజలకు అండగా నిలుస్తున్నారు. సినీ, రాజకీయ, సేవా రంగాల్లో సరికొత్త కార్డు సృష్టిస్తూ అజేయంగా ముందుకెళ్తున్నారు. నవరస నటనా సార్వభౌముడు, అన్న నందమూరి తారక రామారావు దివ్య ఆశీస్సులు మీపై కలకాలం ఉండాలి. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి.' అంటూ 'పద్మభూషణ్', హిందూపురం ఎమ్మెల్యే, 'నటసింహం' నందమూరి బాలకృష్ణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## హ్యాపీ బర్త్‌డే బాలా మావయ్య

అమరావతి (చైతన్యరథం): భోళాతనానికి ప్రతిరూపం... అభిమానుల పాలిట గాడ్ ఆఫ్ మాసెస్... క్యాన్సర్ బాధితులకు సాంత్వన చేకూర్చే ఆపన్నహస్తం... హిందూపురం ప్రజా విజేత... ఆయన ఆయురారోగ్యాలతో వందేళ్లు వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను అంటూ బాలా మావయ్యకు సామాజిక మాధ్యమం వేదికగా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.



చైతన్యరథం




## మోదీ రికార్డు అనితర సాధ్యం

అమరావతి (చైతన్యరథం): 'మన దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పాలనని అధిగమించి ప్రధాని నరేంద్ర మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితర సాధ్యం. 12 ఏళ్ల పాలనలో ఆయన నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలో అజేయశక్తిగా సగర్వంగా నిలిపింది. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడం, స్వావలంబన, సాధికారత దిశగా దేశాన్ని నడిపించిన సమర్థ నాయకుడు ఆయన'... అంటూ ప్రధానిగా వరుసగా ఎన్నికై, అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డు సాధించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీరాజా మరణం సినీ రంగానికి తీరని లోటు



అమరావతి (చైతన్యరథం): 'ప్రఖ్యాత సినీ దర్శకుడు భారతీరాజా మరణం బాధాకరం. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలకు ఎన్నో చిరస్మరణీయ చిత్రాలు అందించారు. భారతీయ సినీ రంగానికి ఆయన మరణం తీరని లోటు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి' అని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు భారతీరాజా కుటుంబ సభ్యులకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## శివప్రసాద్ సేవలు అజరామరం

అమరావతి (చైతన్యరథం): "తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, రంగస్థల, సినీ నటుడు, దర్శకుడు... అన్నింటినీ మించి నా బాల్య స్నేహితుడు, హితుడు... ప్రజలకు ఆయన చేసిన సేవలు అజరామరం' అంటూ డాక్టర్ ఎన్.శివప్రసాద్ జయంతి సందర్భంగా ఆయనకు సామాజిక మాధ్యమం వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాళులర్పించారు.

## 'విశాఖ కార్మికులకు జగన్ క్షమాపణ చెప్పాలి'

అమరావతి (చైతన్యరథం): 'విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు.. విశాఖ ఉక్కును రెండుసార్లు కాపాడిన చరిత్ర మాది. విశాఖ ఉక్కును విధ్వంసం చేసి అక్కడ రాజధాని నిర్మాణం పేరుతో భూములు కొట్టేయాలని ప్రయత్నం చేసింది జగన్ మోహన్ రెడ్డి. స్టీల్‌ప్లాంట్ వలన కాలుష్యం అంటూ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడాలని చూసిన మీరు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు. బాధితులను పరామర్శించడంలో తప్పు లేదు...కానీ స్టీల్‌ప్లాంట్ లేకుండా చెయ్యాలని కుట్ర పన్నిన మీరు అదే విశాఖలో కార్మికులకు క్షమాపణ చెప్పి బెంగళూరు వెళ్లండి' అంటూ సామాజిక మాధ్యమం వేదికగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

# సంక్షేమ పాలనకు నిదర్శనం కూటమి ప్రభుత్వం

- సామాజిక న్యాయం.. సమగ్ర సాధికారతే లక్ష్యం
- విద్య, ఉపాధి, సంక్షేమం, దివ్యాంగుల అభివృద్ధి, గ్రామ-వార్డు పరిపాలనలో విశిష్ట పురోగతి
- గురుకులాలు, హాస్టళ్లలో మెరుగైన ఫలితాలు
- మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి



అమరావతి(చైతన్యరథం): సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, అట్టడుగువర్గాల సమగ్ర సాధికారత అనే మహత్తర లక్ష్యాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ పరిపాలనకు కొత్త దిశను నిర్దేశిస్తోందని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. బుధవారం సచివాలయం ప్రచార విభాగంలో మీడియాతో మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలను శాశ్వతంగా తొలగించాలంటే విద్య, నైపుణ్యం, ఉపాధి, ఆరోగ్యం, గౌరవప్రద జీవనం అనే అంశాలను సమగ్రంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు. ఆ దిశగా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, హాస్టళ్లు, స్టడీ సర్కిల్స్, స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, దివ్యాంగుల సంక్షేమ పథకాలు, స్వర్ణ గ్రామ, వార్డు వ్యవస్థల ద్వారా అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని తెలిపారు.

### విద్య, సాధికారతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం

ఎస్సీ విద్యార్థుల ఉన్నత విద్యకు అండగా నిలుస్తూ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద రూ.1,543.17కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసి 5.40లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. అలాగే ప్రీ మెట్రిక్ విద్యార్థులకు "తల్లికి వందనం" కార్యక్రమం ద్వారా రూ.326.74 కోట్లను 2.51లక్షల మందికి అందజేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మధ్యలో చదువు మానేయకుండా కార్పొరేట్ స్థాయి విద్యను ప్రభుత్వ వ్యవస్థలోనే అందజేసేందుకు ప్రత్యేకకార్యాచరణ చేపట్టామని చెప్పారు.నీట్,జేఈఈ, సివిల్స్, గ్రూప్స్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు నాణ్యమైన కోచింగ్‌ను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. డీఎస్సీ కోచింగ్ ద్వారా 2,000 మందికి శిక్షణ ఇవ్వగా, అందులో 331 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లుగా అనేక మంది ఉద్యోగాలు సాధించడం ద్వారా ప్రభుత్వ కోచింగ్ వ్యవస్థ సమర్థతను నిరూపించిందన్నారు.

### గురుకులాలు-హాస్టళ్లలో రికార్డు స్థాయి ఫలితాలు

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని మంత్రి తెలిపారు. టెన్త్‌లో 85.32 శాతం, ఇంటర్మీడియట్‌లో 72.30 శాతం ఫలితాలు నమోదయ్యాయని చెప్పారు. ప్రత్యేకంగా గురుకులాల్లో టెన్త్‌లో 89శాతం, ఇంటర్మీడియట్‌లో 92శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. ఇంటర్మీడియట్‌లో 950కు పైగా మార్కులు 45 మంది విద్యార్థులు సాధించగా, టెన్త్‌లో 591 మార్కులు సాధించిన విద్యార్థి హాస్టల్ నుంచే రావడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు, ప్రత్యేక సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లోనూ విద్యార్థులు రాణించేలా నాలుగు ఎక్సలెన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

### హాస్టళ్లలో సమగ్ర మౌలికవసతులు

విద్యార్థులకు సురక్షిత, పరిశుభ్రమైన, గౌరవప్రద వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం విస్తృతస్థాయిలో చర్యలుచేపట్టిందని మంత్రితెలిపారు.రూ.104.96 కోట్ల వ్యయంతో హాస్టళ్ల మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టి 774 హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరిచామని చెప్పారు. ప్రతి హాస్టల్‌లో ఆర్వో ప్లాంట్లు, కొత్త మెట్రన్స్, పరిశుభ్రత నిర్వహణకు ప్రత్యేక శానిటేషన్ వ్యవస్థలు, అవుట్ సోర్సింగ్ హౌస్ కీపింగ్ సిబ్బందిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 989 హాస్టళ్లలో రూ.19.80 కోట్లతో ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అలాగే మెకనైజ్డ్ కిచెన్లను ప్రవేశపెట్టి పరిశుభ్రమైన, పోషకాహార భోజనం అందిస్తున్నామని చెప్పారు. వంట సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.

### విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక కార్యాచరణ

ప్రతి హాస్టల్, గురుకులంలో హెల్త్ సూపర్‌వైజర్లు, నర్సింగ్ సిబ్బందిని నియమించి విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని మంత్రి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. హాస్టళ్లలో విద్యా ర్థులు కుటుంబసభ్యుల్లా ఉండేలా వార్డెన్లు, సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు.

### దివ్యాంగుల సంక్షేమంలో వినూత్న సంస్కరణలు

దివ్యాంగుల సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తోందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 30 లక్షల మందికి సేవలు అందించామని, రూ.13 కోట్లకు పైగా నిధులు కేటాయించా మని తెలిపారు. 52,263 మంది దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశామని చెప్పారు. 329 దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించామని, త్వరలో నియామకాలు పూర్తిచేస్తామని తెలిపారు. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6,000లకు పెంచిన ప్రభుత్వం, వారికి విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలోనూ ముందంజలో ఉందన్నారు. ప్రతి కలెక్టరేట్‌లో దివ్యాంగులకు అనుకూల సౌకర్యాలు, ప్రత్యేక లిఫ్టులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేసి వారికి గౌరవప్రద జీవనోపాధి కల్పించే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

### స్వర్ణ గ్రామ, వార్డు వ్యవస్థతో చేరువైన పరిపాలన

స్వర్ణ గ్రామ, వార్డు వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. 1.68కోట్ల ఇళ్ల మ్యాపింగ్, 1.71 కోట్ల కుటుంబాల ఈకేవైసీ పూర్తి చేశామని వెల్లడించారు. డిజీ లాకర్ ద్వారా ప్రతి పౌరుడు తన ముఖ్యపత్రాలను డిజిటల్‌గా భద్రపరుచుకునే అవకాశం కల్పించామని తెలిపారు. గ్రామ, వార్డు సిబ్బందికి ప్రమోషన్లు, బదిలీల్లో పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

### ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో రికార్డు

2024-25 సంవత్సరానికి ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.26,044 కోట్ల కేటాయింపు చేశామని మంత్రి వెల్లడించారు.గత ప్రభుత్వంతో పోలిస్తే ఇది 10శాతం అధికమని పేర్కొన్నారు. కేవలం నిధుల కేటాయింపే కాకుండా వాటి వినియోగంలోనూ రికార్డుస్థాయి పురోగతి సాధించామని తెలిపారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్.ఎమ్.నాయక్, స్త్రీ శిశు, దివ్యాంగ, వృద్ధ, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్య కుమారి, సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు బి.లావణ్య వేణి, ఏపీ గురుకుల పాఠశాలల సొసైటీ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు శాఖ సంచాలకులు శివప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు కె.సునీల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించింది కూటమి ప్రభుత్వమే

- ప్రమాదం జరిగిన వెంటనే తక్షణమే స్పందించాం
- నేడు రప్పారప్పా బ్యాచ్ వచ్చి డ్రామాలు ఆడుతున్నారు
- స్టీల్ ప్లాంట్ పేరెత్తే అర్హత జగన్‌రెడ్డికి లేదు
- హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజం



విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి రాత్రి 7:15కి చేరుకున్నాం.అప్పటికే అధికారులు సహాయక చర్యలు చేస్తున్నారని వివరించారు. ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి ప్రమాదం జరిగిన ఆరు గంటల్లోనే వచ్చారని తెలిపారు. మృతుల కుటుంబాలకు భరోసా కల్పించారని చెప్పారు. ఈరోజు పులివిందుల ఎమ్మెల్యే వచ్చారు. హాస్పిటల్ దగ్గరకు వెళితే రప్పారప్పా బ్యాచ్ అరుపులు వినిపిస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ అనే పదం పలకడానికి కూడా అర్హత లేని వ్యక్తి జగన్‌రెడ్డి. జగన్ విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు రాజధానికి వినియోగిద్దామ న్నారని సీనియర్ ఐఏఎస్ అధికారి చెప్పారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు ధర్నా చేస్తుంటే ఒక్క రోజు ధర్నా దగ్గర జగన్ వెళ్లలేదు. పైగా వారిని ఎయిర్‌పోర్ట్‌కి పిలిపించి మాట్లాడారు. ఈ రోజు కూడా కార్మికసంఘాల నాయకులను పిలిపించి మాట్లా డించుకు న్నారు. కార్మికులకు రూ.60 లక్షల నుంచి కోటి ఇన్సూరెన్స్ రూపంలో వస్తున్నాయి. మొదటిసారి మృతుల్లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుడి కుటుంబంలో ఒక్కరికి రెగ్యులర్ ఉద్యోగం ఇచ్చే నిర్ణయం ఉక్కు మంత్రి కుమారస్వామి తీసుకున్నారు. ప్లాంట్ చతికిలబడ్డ స్థితి నుంచి 99 శాతం ప్రొడ్యూషన్ వచ్చే స్థితికి వచ్చింది. ఎల్‌జీ పాలిమర్ ఇన్సూరెన్స్‌గా 150 కోట్లు ఇస్తే కేవలం రూ.12 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. గంగవరం పోర్టుకి 10.24 శాతం వాటా రాష్ట్రానికి ఇవ్వాలని ఉంది..ఆ వాటా కూడా వెనక్కి ఇచ్చేశారు. వైసీపీ ఐదేళ్లలో ఒక్కరోజైన ఉక్కు శాఖ మంత్రిని తీసుకుని రాగలిగారా? అని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్‌ను రక్షించింది కూటమి ప్రభుత్వమేనని, మృతిచెందిన కాంట్రాక్ట్ కార్మికులకు కూడా శాశ్వత స్టీల్ ప్లాంట్ ఉద్యోగం కల్పిస్తున్నామని తెలిపారు.

# తోతాపురి రైతు సంక్షేమం ఓర్వలేకనే విషప్రచారం

- అబద్ధాల రాతలతో భయపెట్టాలని చూస్తున్నారు
- గొడ్డలి పార్టీ కుట్రలను తిప్పికొడతాం
- జగన్ హయాంలో అన్నదాతలను దోపిడీ చేశారు
- చంద్రబాబు హయాంలో గిట్టుబాటు ధర
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): తోతాపురి మామిడి రైతుల కష్టాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూస్తున్న వైసీపీ మాఫియా దౌర్భాగ్యపు కుట్రలను రాష్ట్ర ప్రజలు, రైతులు గమనిస్తున్నారని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూట మి ప్రభుత్వం రైతన్నకు అండగా నిలిచి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుంటే వాటిని జీర్ణించుకోలేక వైసీపీ అనుబంధ మీడి యా, సోషల్ మీడియా వేదికల ద్వారా అసత్య ప్రచారాలకు తెర లేపడం దురదృష్టకరమన్నారు. తోతాపురి మామిడి సాగుపై వైసీపీ పార్టీ అనుకూల పత్రిక ప్రచురించిన కథనం పూర్తిగా వాస్తవాలకు విరుద్ధమని, రైతుల్లో భయాందోళనలు సృష్టించేందుకు రాజకీయ కక్షతో అల్లిన అబద్ధాల పుట్ట అని పేర్కొన్నారు. గత పదేళ్లలో ఎన్న డూ లేని విధంగా గత ఏడాది తోతాపురి దిగుబడులు రికార్డు స్థాయిలో పెరిగినా, అంతర్జాతీయ మార్కెట్లో ఒడిదొడుకులు ఉన్నప్పటికీ రైతు నష్టపోకూడదనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేసి, ప్రతి కిలో తోతాపురి మామిడిపై రూ.4 సబ్సిడీ ప్రకటిం చి ఫ్యాక్టరీల ద్వారా రూ.8 కొనుగోలు ధర లభించేలా చర్యలు తీసుకుని రైతుకు మొత్తం రూ.12 గిట్టుబాటు ధర అందేలా చేసి రూ.190 కోట్ల పరిహారం అందించామని వివరించారు. రాష్ట్రంలో తోతాపురి మామిడి ప్రధానంగా చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో సాగవుతుందని తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లా కలెక్టర్లు, తోతాపురి గుజ్జు, బాట్లింగ్ పరిశ్రమల యాజమాన్యాలతో ప్రభుత్వం పలుమార్లు సమీక్షలు నిర్వహించిందన్నారు. రైతుల వద్ద నుంచే నేరుగా పండ్లు కొను గోలు చేయాలని, రైతులకు తగిన ధర చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ప్రస్తుతం 31 గుజ్జు పరిశ్ర మలు కొనుగోళ్లు ప్రారంభించాయని, జూన్ 9 నాటికి 62,404 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని రైతుల నుంచి కొనుగోలు చేశాయని తెలిపారు.

### వైసీపీ నేతల సిండికేట్ దోపిడీతో రైతులకు నష్టం

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. వైసీపీ నేతలకు చెందిన పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్‌గా మారి రైతుల శ్రమను దోచుకున్నాయని ఆరోపించారు. కిలో రూ.8 ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టంగా సూచించినప్పటికీ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ఫుడ్స్, ప్రకాష్‌రెడ్డికి చెందిన సీజీఆర్ ఫుడ్స్ సంస్థలు రైతులకు కేవలం రూ.3 మాత్రమే చెల్లిస్తున్నాయని ఆరోపించారు. టాసా, సన్నిధి వంటి సంస్థలతో కలిసి తక్కువ ధరలకు కొనుగోళ్లు చేస్తూ రైతులను నష్టపరుస్తున్నారని విమర్శించారు.

### వైసీపీ ఐదేళ్ల దగా..కూటమి రెండేళ్ల భరోసా

వైసీపీ ఐదేళ్ల పాలనలో మద్దతు ధరల కోసం కేవలం రూ.880 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, మామిడి ధర కిలో రూ.4కి పడిపోయినా రైతులను పట్టించుకోలేదని విమర్శించా రు. అయితే కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే మామిడి, పొగాకు, కోకో, కాఫీ, మిర్చి, టమాటా, ఉల్లి రైతులకు మద్దతు ధరల రూపంలో రూ.1,200 కోట్లు అందించి రైతులకు అండగా నిలిచిందని వివరించారు.

### ఢిల్లీని కదిలించిన చంద్రబాబు చొరవ

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తోతాపురి మామిడికి మార్కెట్ ఇంటర్వె న్షన్ స్కీమ్ వర్తించేలా చేయగలిగారని తెలిపారు. అదేవిధంగా మ్యాంగో పల్ప్‌పై 12 శాతం జీఎస్టీ తొలగించాలని, ఫ్రూట్ జ్యూస్‌లపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విషయాన్ని గుర్తుచేశారు.

### రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 50,922 మంది రైతుల నుంచి 3,08,261 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. చిత్తూరులో 1.65 లక్షల టన్నులు, తిరుపతిలో 45 వేల టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 టన్నులు కొనుగోలు చేశామని చెప్పారు. మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేశామన్నారు. మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసి కొనుగోళ్లను ప్రత్యక్షంగా పర్య వేక్షిస్తున్నామని తెలిపారు. పార్లే ఆగ్రో, కోకాకోలా, పెప్సీ వంటి సంస్థలతో చర్చలు జరిపి రైతుల నుంచి నేరుగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వైసీపీ మానస పత్రిక ఎన్ని కథనాలు రాసినా, ఎన్ని దుష్ప్రచారాలు చేసినా రైతులు నిజాలను గుర్తిస్తున్నారని స్పష్టం చేశారు.

# విశాఖలో గొడ్డలి పార్టీ శవరాజకీయాలు

- జగన్‌రెడ్డి దుష్ప్రచారాన్ని ప్రజలు గమనించారు
- బాధితులకు కూటమి భరోసా కల్పించింది
- ఉద్యోగులను తీసేస్తున్నారనే ప్రచారం అవాస్తవం
- కేంద్ర నిధుల దారిమళ్లింపు పచ్చి అబద్ధం
- గత ప్రభుత్వంలో ఉత్పత్తి సామర్థ్యం కుంటుపడింది
- కూటమి ప్రభుత్వంలో 95% ఉత్పత్తి సామర్థ్యం
- ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంలో 12 మంది చనిపోతే
- కేవలం ముగ్గురికే కోటి రూపాయలు ఇచ్చారు
- నాడు బాధితులకు ఇచ్చింది కంపెనీ సొమ్మే కానీ..
- వైసీపీ ప్రభుత్వం సొంతంగా ఇచ్చింది కాదు
- ఎల్జీ పాలిమర్స్ బాధితులకు కట్టిస్తామన్న
- సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏమైందో చెప్పాలి
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్




మంగళగిరి (చైతన్యరథం): విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగి న ప్రమాదంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం చికిత్స పొందుతూ మరో కార్మికుడు కూడా మరణించడం అత్యంత విచారకరమని చెబుతూ జగన్‌రెడ్డి శవరాజకీయాలను ఎండగట్టారు. ఈ ఘోర ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత వేగంగా స్పందించాయి. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, లోకేష్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను పరామ ర్శించి వారికి ధైర్యం నింపారు. ఇలాంటి సంఘటనలు పునరావృ తం కాకుండా ఉండాలంటే పరిశ్రమల్లో మరింత పటిష్టమైన 'అడ్వాన్స్ అలర్ట్ సిస్టమ్' ఏర్పాటు చేయ కోవాల్సిన అవసరం ఉందన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదం ఎందుకు జరిగింది? మానిటరింగ్ సిస్టమ్ ఎక్కడ ఫెయిల్ అయిం ది? అనే అంశాలపై సమగ్రమైన నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికా రులను ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక ఉమ్మడి విచారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. ఈ కమిటీ ద్వారా త్వరలోనే పూర్తి నిజనిర్ధారణను ప్రజ ల ముందుకు తీసుకొస్తామని చెప్పారు. నష్టపోయిన ప్రతి కుటుం బానికి తక్షణ ఉపశమనం కింద రూ.25 లక్షల చెక్కులను ఇప్ప టికే అందజేశామని తెలిపారు. మరణించిన శాశ్వత ఉద్యోగుల కుటుంబాలకు అన్ని రకాలుగా కలుపుకుని భవిష్యత్తులో రూ.2 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించేలా ప్రణాళిక సిద్ధం చేస్తు న్నామని వివరించారు. బాధితుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వడంతో పాటు, వారి పిల్లల చదువులకు పూర్తి సహా యం అందిస్తాం. అలాగే వారు స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్‌లోనే కొనసా గేలా వసతి సదుపాయం కల్పిస్తాం. ప్రమాదంలో నష్టపోయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు కూడా రూ.కోటి వరకు ఆర్థిక సహాయం అందేలా చూస్తున్నట్లు వివరించారు.

### స్టీల్ ప్లాంటును కాపాడుకున్నాం

కష్టకాలంలో బాధితులకు ధైర్యం చెప్పాల్సింది పోయి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి రాజకీయ ఆరోపణలు చేయడం శోచ నీయమని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ నుంచి ఉద్యోగులను తీసే స్తున్నారనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించారనేది పచ్చి అబద్ధం. మా దగ్గర పైసా పైసాకు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. ఈ నిధులను స్టీల్ ప్లాంట్‌కు ఉన్న పాత అప్పులు తీర్చడానికి, పెండింగ్ పేమెంట్స్ క్లియర్ చేయడానికి పూర్తిగా వినియో గించాం. ఇందులో రూ.4,000 కోట్లను ముడిసరుకు కొనుగోలు కు, మరో రూ.5,000 కోట్లను ప్లాంట్ అప్‌గ్రేడేషన్, ప్లాంట్‌ను తిరిగి పూర్తిస్థాయి ఆపరేషన్స్‌లోకి తీసుకురావడానికి ఖర్చు చేశా మని వివరించారు. గత వైసీపీ పాలనలో నిర్లక్ష్యం వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ కేవలం 30% ఉత్పత్తి సామర్థ్యంతో కుంటుపడింది. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్రం ఇచ్చిన రూ.11,440 కోట్ల నిధులను నూటికి నూరు శాతం ప్లాంట్ కోసమే ఖర్చు పెట్టి, ఈరోజు దాన్ని 95% ఉత్పత్తి సామర్థ్యానికి తీసుకువచ్చాం. ప్లాంట్ ను కాపాడుకోవడంలో మా ప్రభుత్వం పూర్తిగా సక్సెస్ అయిందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. ఈరోజు ప్లాంట్ ఉత్పత్తి ఏకంగా 6 లక్షల టన్నులకు చేరుకుందంటే దానికి మా ప్రభుత్వం ఇచ్చిన నిధులు, చూపిన నిబద్ధతే కారణమని స్పష్టం చేశారు.

### ఎల్జీ పాలిమర్స్ బాధితులకు జగన్ ఏం చేశారు?

గత ప్రభుత్వంలో ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీక్ దుర్ఘటన ఎన్నో కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆ ప్రమాదంలో 12 మంది ప్రాణాలు కోల్పోతే అప్పటి ప్రభుత్వం కేవలం ముగ్గురికి మాత్రమే కోటి రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులుపు కుంది. ఆ సొమ్ము కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానా నుంచి ఇవ్వలేదు. సదరు కంపెనీ నుంచే వసూలు చేసి ఇచ్చి తామేదో గొప్పలు చేసినట్లు ప్రచారం చేసుకున్నారు. మిగిలిన బాధితులను, అనారోగ్యం పాలైన వందలాది కుటుంబాలను నట్టేట ముంచారు. గ్యాస్ లీక్ వల్ల తీవ్ర అస్వస్థతకు గురైన స్థానిక ప్రజల కోసం అక్క డ అత్యాధునిక హాస్పిటల్ కట్టిస్తామని మాట ఇచ్చిన జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దాని గురించి కనీస చర్యలు కూడా తీసుకోలేదు. ఈరోజు "మా ప్రభుత్వం వస్తే కోటి ఇస్తాం, రెండు కోట్లు ఇస్తాం" అని మళ్లీ కొత్త నాటకాలకు తెరలేపడంపై ప్రజలు మండిపడుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రమాదం జరిగితే ఘట నా స్థలానికి వెళ్లకుండా విమానాశ్రయంలోనే మీటింగులు పెట్టి బాధితులను ఎయిర్‌పోర్ట్‌కే రప్పించుకున్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు చూశారని గుర్తుచేశారు. నేనే ప్లాంట్‌ను పరిరక్షించాను, అసెంబ్లీలో తీర్మానం చేశాను, కేంద్రానికి రెండుసార్లు లేఖలు రాశానని గత జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు. మరి అంత చిత్తశుద్ధి ఉంటే, మీ ఐదేళ్ల కాలంలో సౌత్ కొరియన్ స్టీల్ ప్లాంట్ కంపెనీ 'పోస్కో'తో నాన్-బైండింగ్ ఎంఓయూ ఎందుకు చేసుకున్నారు? విశాఖ స్టీల్ ప్లాంట్ పరిధిలోనే 'గ్రీన్ స్టీల్ ఇండస్ట్రీ' పెట్టాలని ఎందుకు ప్రతిపాదించారు? ఒకవైపు కాపాడుతామని చెప్తూనే, మరోవైపు ప్లాంట్ భూములను పోస్కోకు కట్టబెట్టేలా ఎందుకు ప్లాన్ చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

### స్టీల్ ప్లాంట్ భూముల్లో రాజధాని ఆలోచన మీదికాదా?

విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని నమ్మబలికిన గత ప్రభుత్వం ఈ స్టీల్ ప్లాంట్ భూముల్లోనే రాజధాని నిర్మించాలనే ఆలోచనను ప్రస్తావించిందా లేదా? స్టీల్ ప్లాంట్‌ను నిజంగానే పరిరక్షించాలనే ఆలోచన ఉంటే ఈ రెండు వివాదాస్పద ప్రస్తా వనలు ఎందుకు జరిగాయో గత పాలకులు తమను తాము ప్రశ్నించుకోవాలి. మీ డబుల్ గేమ్స్‌ని ప్రజలందరూ గమనిస్తు న్నారని హితవుపలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి నేరుగా ప్రధానమంత్రిని కలిసి 'విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు' అని, ఇది కోట్ల మంది నమ్మకమని స్పష్టం చేశారు. అభ్యర్థన మేరకు కేంద్ర స్టీల్ శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి తక్షణమే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సంద ర్శించారు. వెనువెంటనే రూ.500 కోట్ల నిధులు విడుదల చేయ డమే కాకుండా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అవ్వదని ప్రక టించా రు. ఇది వాస్తవం కాదా? మరి మీకు ఐదేళ్ల కాలపరిమితి ఇస్తే ఈ పని ఎందుకు చేయలేకపోయారు? అని ప్రశ్నించారు. బాధాకరమైన ఘటనలను రాజకీయం చేయడం మానుకోవాలని హితవుపలికారు. మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్న మీరు.. మీ అంతరాత్మను ఒక్కసారి ప్రశ్నించుకోవాలని సూచించారు.

# చిత్తూరు గ్రానైట్ పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొస్తాం

- గత ఐదేళ్లు రాష్ట్రంలోని మైనింగ్ రంగాన్ని లూటీ చేశారు
- అడ్డగోలుగా పెనాల్టీలు వేసి క్వారీలను లాక్కున్నారు
- వాటిని వినియోగంలోకి తెచ్చి ఆదాయం పెంచుదాం
- మైనింగ్ శాఖ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర

చిత్తూరు(చైతన్యరథం): రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో మైనింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా లో సుమారు 600కి పైగా క్వారీలు ఉన్నప్పటికీ సగానికి పైగా వినియోగంలో లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. చిత్తూరు బ్లాక్ గ్రానైట్‌కు ప్రపంచవ్యాప్తంగా మంచి మార్కెట్ ఉందని పేర్కొంటూ.. అవకాశాలను అందిపుచ్చుకునేలా అధికారులు కూడా పనిచేయాలని సూచించారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో



మైనింగ్ రం గంలో వైసీపీ నాయకులు చేసిన దురాగతాలకు మైనింగ్ రంగం బలైపోయింది. అడ్డగోలుగా పెనాల్టీలు వేసి క్వారీలను బలవంతంగా లాక్కున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక మైనింగ్ రంగం లో తీసుకున్న వినూత్న నిర్ణయాలతో 40శాతం ఆదాయం పెరిగింది. మరోవైపు ఇనుప ఖనిజం గనులను కూడా గుర్తించాం. బీచ్ శాండ్ మినరల్స్ ఉత్పాదకత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కారిడార్ ప్రకటించింది. ఉత్తరాంధ్రలో బీచ్ శాండ్ కారిడార్ ఏర్పా టు చేయబోతున్నామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్వారీలను దశల వారీగా వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకువెళు తున్నామని తెలిపారు. గ్రానైట్, క్వార్జ్, బైరైటీస్ వంటి విలువైన వనరులకు విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఆదాయం మరింత పెంచే అవకాశం కలుగుతుంది. రాష్ట్రంలోని మైనింగ్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించి ఏపీలో అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్టీఆర్ రాక తోనే రాష్ట్రంలో బీసీలకు గుర్తింపు లభించింది. గతంలో వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్లు కల్పిస్తే..జగన్‌రెడ్డి తొలగించాడు. మళ్లీ కూటమి అధికారంలోకి రాగానే వడ్డెర్లకు న్యాయం చేశాం. జిల్లాల వారీగా సొసైటీలను గుర్తించి వడ్డెరలకు న్యాయం చేస్తామని తెలిపారు. చిత్తూరు జిల్లా గ్రానైట్ పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## భారతీరాజా మృతి తీరనిలోటు

### మంత్రి కందుల దుర్గేష్ సంతాపం



అమరావతి (చైతన్యరథం): ప్రముఖ దర్శకులు భారతీరాజా మరణం భారతీయ చలనచిత్ర రంగానికి తీరని లోటు అని మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. గ్రామీణ నేపథ్య చిత్రాలకు సరికొత్త ప్రాణం పోసిన మహోన్నత దర్శకుడు భారతీరాజా అని కొనియాడారు. ఎందరో నూతన నటీనటులను, సాంకేతిక నిపుణులను సినీ పరిశ్రమకు పరిచయం చేసిన 'దర్శక శిఖరం' భారతీరాజా. చిత్రసీమలో ఒక అద్భుత శకం ముగిసిందని, ఆయన మరణంతో చలనచిత్ర పరిశ్రమ ఒక గొప్ప మార్గదర్శకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'సినిమా అంటే కేవలం గ్లామర్ కాదు.. అచ్చమైన మట్టి వాసన' అని నిరూపించిన సృజనశీలి భారతీరాజా అని గుర్తు చేసుకున్నారు. తరాలు మారినా తెలుగు, తమిళ ప్రేక్షకుల గుండె ల్లో భారతీరాజా గారి ముద్ర చెరిగిపోనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

## సబ్‌స్టేషన్లను త్వరగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అంతరాయాలు కలగరాదు
- అత్యవసర సేవల విభాగాలకు భూగర్భ కేబులింగ్
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యల పరి ష్కారానికి కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం కీలకమని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరఫరా పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలానే అత్యవసర సేవల విభాగాలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు భూగర్భ కేబులింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. సచివాలయంలో బుధవారం ఇంధన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన పలు కీలక ఆదే శాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో విద్యుత్ అంతరాయాల వల్ల రోగులు ఇబ్బందులు పడకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలోని సుమారు 30 ప్రధాన ఆస్పత్రుల్లో జనరే టర్ల పనితీరును సమీక్షించి కరెంట్ నిలిచిపోయిన సమయంలో స్విచ్ ఓవర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయా లని సూచించారు. అలాగే విద్యుత్ శాఖ



చేపడుతున్న అన్ని అభివృ ద్ధి ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో విద్యుత్ అంతరా యాల వల్ల భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన వెంటనే పునరుద్ధరణ చేయడానికి సంబంధించిన అవకాశాలను పరిశీలిం చాలని ఆదేశించారు. వేసవికాలంలో ఎదురైన విద్యుత్ సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న మంత్రి సమస్యల పరిష్కారంపై మరింత దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, ట్రాన్స్‌కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్ చంద్, డైరెక్టర్లు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల భూ కబ్జాపై ఫిర్యాదు

- తాతల కాలం నాటి భూమిపై దాయాదుల కన్ను
- ప్రజావిజ్ఞప్తుల దినంలో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

మంగళగిరి(చైతన్యరథం): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జలదంకి మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన తోటకూర వెంకట సురేష్ వైసీపీ నేతల అండతో జరిగిన భూ కబ్జాపై టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. 2023లో వైసీపీ ప్రభుత్వ రీ సర్వేలో జలదంకి మండలం పరిధిలోని పట్టా నంబర్ (ఎల్‌పీఎం): 2827లో గల తమ భూమి రికార్డుల్లో వేరే వ్యక్తుల పేర్లను చేర్చారు. ఆ తర్వాత సదరు వ్యక్తులు ఆ భూమిని పచ్చిశెట్టి చంద్రశేఖర్ అనే వ్యక్తికి అమ్మేశారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన వ్యక్తులు ఆ భూమి తమదేనంటూ తమను అడ్డుకుంటున్నారని తెలిపారు. పాత రెవెన్యూ రికార్డులను పరిశీలించి తన భూమిని తనకు అప్పగించాలని రెవెన్యూ అది కారుల చుట్టూ తిరుగుతుండటంతో చంద్రశేఖర్ తమని బెదిరించ డానికి నెల్లూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి, గంజాయి కేసుల్లో నిందితుడైన గంధం సుబ్బారావు, ఆంజనేయులు, స్థానిక వైసీపీ మాజీ సర్పంచ్ సుధీర్ కలిసి తనపైకి రౌడీలను పంపారు. ఏప్రిల్ 30న స్థానిక సచివాలయం వద్ద తనని సదరు రౌడీ మూకలు గొంతు పట్టుకుని చంపడానికి ప్రయత్నించగా ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నట్లు తెలిపారు జలదంకి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు నెల్లూరు ఎస్పీ గ్రీవెన్స్‌లో కూడా అర్జీ ఇచ్చాను. కలిగిరి సీఐ కనీసం నిందితులను పిలిపించి విచారించకుండానే ఏకపక్షంగా ఆ అర్జీని క్లోజ్ చేశారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించా లని కోరారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ అర్జీలు స్వీకరించారు.

### అక్రమంగా వైసీపీ నేత భూమి రిజిస్ట్రేషన్

మార్కాపురం జిల్లా హనుమంతునిపాడు మండలం ముక్కు వారిపల్లి



గ్రామానికి చెందిన నారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్: 238/2 (పట్టా నంబర్: 278) నందు గల 4.00 ఎకరాల భూమిని తాము 23/06/1999 నాడు కనిగిరి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. 2010లో వైసీపీ నేత గా ఉన్న సాయపనాభరెడ్డిగారి ఆనందరెడ్డి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని ఆక్రమించారు

తిరుపతి జిల్లా తిరుచానూరుకి చెందిన రూప గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెంబర్ 231/10, ప్లాట్ నెంబర్ 6లో ఉన్న తన భూమిని కొందరు స్థానిక రౌడీ మూకల సహాయంతో అక్రమంగా ఆక్రమించారు. 1984 నుంచి ఉన్న నకలు పత్రాలు, రిజిస్టర్డ్ సేల్ డీడ్, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్, లేఅవుట్ కాపీలతో సహా అన్ని రకాల చట్టబద్ధమైన అసలు పత్రాలు తన వద్ద ఉన్నప్ప టికీ అక్రమార్కులు తనను తీవ్రంగా వేధిస్తున్నారు. సదరు స్థలంపై ఎదుటి పక్షానికి ఎటువంటి హక్కులు లేవని మండల్ సర్వేయర్ హేమంత్ కుమార్ స్పష్టంగా చెప్పినా రెవెన్యూ అధికారులు సరిహద్దులను సరిగ్గా కొలవకుండా నిర్లక్ష్యం వహించారు. దీన్ని ఆసరాగా చేసుకుని మే 7న పేరం కృష్ణమ నాయుడు, శివశంకర్ బలవంతంగా తమ భూమిలోకి చొరబడి ఆక్రమించుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### రేకుల షెడ్డు ధ్వంసం చేసి వేధింపులు

చిత్తూరు జిల్లా తిమ్మసముద్రం గ్రామానికి చెందిన పారిజాతం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంట్లో నివసిస్తూ ఇంటి ముందున్న ఖాళీ స్థలంలో ఎన్నో ఏళ్లుగా రేకుల షెడ్డు వేసుకుని వాడుకుంటున్నాం. ఇటీవల కొందరు దుండగులు రేకుల షెడ్డును, సామగ్రిని పూర్తిగా ధ్వంసం చేశారు. ఇంటి గోడలను పాడు చేసి కరెంట్ మీటర్ రూమ్‌ను పగులగొట్టి బెదిరించారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమ స్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి సర్వేచేసి పాస్‌పుస్తకాలు ఇవ్వాలి

బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం పళ్ళవారిపాలెం గ్రామానికి చెందిన పోలిశెట్టి వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం ఉగ్గినపాలెం రెవెన్యూ పరిధి బుచ్చియ్యపేట పంచాయ తీలోని సర్వే నెంబర్ 222/2లోని 2 ఎకరాల 86 సెంట్ల భూమిని తనతో పాటు మరో 18 మంది కలిసి గత 28-10-2016న చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. కొంత మంది ఉద్యోగ రీత్యా హైదరాబాద్, బెంగళూరులో ఉండటం వల్ల పాస్‌బుక్కులు తీసుకోలేదు. మిగిలిన భూమిని సర్వే చేసి అందరికీ పాస్‌బుక్కులు ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోకపోవడంతో హైకోర్టును ఆశ్ర యించాం. దాంతో భూమిని సర్వే చేయాలని 2023లో స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కశింకోట తహసీల్దారు కోర్టు ఆర్డర్‌ను కూడా పక్కనపెట్టి "సబ్ డివిజన్ కాలేదు, మేము సర్వే చేయలేము, జిల్లా సర్వేయర్‌ను కలవాలని 09-08-2024న ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. హైకోర్టు ఆర్డర్ ఇచ్చినా రెవెన్యూ అధికా రులు సర్వే చేయడం లేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

చైతన్యరథం

# కర్నూలు పశ్చిమప్రాంతంపై శ్రద్ధ పెట్టాలి

## సాగు, తాగునీటి సమస్య రానియొద్దు: మంత్రి నిమ్మల రామానాయుడు

విజయవాడ(చైతన్యరథం): ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా పార్టీ నాయకులతో ఎస్ఐఆర్‌పై ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు సమావేశం నిర్వహించారు. మంత్రి టి.జి.భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు కె.ఈ. శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, బి.వి.జయనాగేశ్వరరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిశె ఆది కృష్ణమ్మ, ఆదోని, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల టీడీపీ ఇన్‌చార్జ్ నాయకులు పాల్గొన్నారు. కర్నూలు పశ్చిమప్రాంతం సాగు, తాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కర్నూలు జిల్లా పశ్చిమప్రాంతానికి కీలక మైన గుండ్రేవుల, ఆర్డీఎస్ రైట్ కెనాల్, గాజుల దిన్నె, వేదవతి, గురురాఘవేంద్ర



పురోగతిపై చర్చించారు. జిల్లాలో 68 ట్యాంకుల పథకంలో భాగమైన జొన్నగిరి ట్యాంకుకు పైప్‌లైన్ నిర్మాణంపై అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గాజుల దిన్నె ప్రాజెక్టుకు భూసేకరణ, గేట్ల అమరిక, పెంచిన ఒక టీఎంసీ నీటి నిల్వకు అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులలో వేదవతి లిఫ్ట్ స్కీంను 2028 నాటికి పూర్తి చేసేలా ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆదేశాల మేరకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఆలూరు నియోజకవర్గంలోని నగరడోన రిజర్వాయర్‌లో ఆగిన పనులను మరలా చేపట్టేలా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు సాగు, తాగు నీరందించే గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టులకు సంబంధించి అంత ర్రాష్ట్ర సమస్యలు పరిష్కరించేలా సంప్రదింపులు చేపట్టాలని నిర్ణయించారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు సంబందించి ప్రత్యేక మరమ్మతుల కోసం ప్రణాళిక రూపొందించి ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలకు సాగు, తాగు నీరందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

## బాలయ్య జన్మదిన వేడుకలు

- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ
- పాల్గొన్న ఎన్టీఆర్ లిటరేచర్ కన్వీనర్ అట్లూరి



హైదరాబాద్ (చైతన్యరథం): పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ 66వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ కన్వీనర్, హిందూ సాధు పరిషత్ అధ్యక్షులు అట్లూరి నారాయణరావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, జ్యూస్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం మానవతా దృక్పథంతో సాగింది. బాలకృష్ణ ఎప్పటి కప్పుడు సమాజానికి సేవ చేయాలని పిలుపునిస్తూ అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఉంటారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆయన సేవా స్ఫూర్తిని ప్రతిబింబించింది. అట్లూరి నారాయణరావు మాట్లాడుతూ బాలయ్య కేవలం నటుడు మాత్రమే కాదు, ప్రజల పట్ల అపారమైన ప్రేమ, సేవాభావం కలిగిన నాయకుడు. ఆయన పుట్టినరోజును సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు రోగులతో ఆత్మీయంగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## టీడీఆర్ బాండ్లలో రూ.414 కోట్ల కుంభకోణం

- సిట్ విచారణలో వైసీపీ నేతల దోపిడీ బట్టబయలు
- అక్రమాల వెనుక గొడ్డలి పార్టీ పెద్ద తలలు
- యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్



తిరుపతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలు, దోపిడీ పాలనకు ప్రతీకగా నిలిచిందని, టీడీఆర్ బాండ్ల కుంభకోణమే అందుకు సజీవ సాక్ష్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంటుండగా, వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీఆర్ బాండ్ల వ్యవహారంలో భారీ అవినీతి జరిగినట్లు సిట్ విచారణలో తేలిందన్నారు. తిరుపతిలో రెసిడెన్షియల్ భూములను కమర్షియల్‌గా చూపించి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్ల గొట్టారని మండిపడ్డారు. నాటి పాలనలో స్మార్ట్ సిటీ పేరుతో తిరుపతిలో కొత్త రహదారుల నిర్మాణం కోసం రైతులను బెదిరించి ఒత్తిడి తెచ్చి భూములు లాక్కున్నారని ధ్వజమెత్తారు. టీడీఆర్ బాండ్ల వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరైనా చట్టం ముందు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరించారు. సిట్ నివేదిక ప్రకారం రూ.414 కోట్ల మేర అక్రమాలు వెలుగులోకి వచ్చాయని, కానీ ప్రజల అంచనా ప్రకారం కుంభకోణం వేల కోట్లకు చేరే అవకాశం ఉందన్నారు. ఇంకా ఎక్కడైనా అవినీతి ఆనవాళ్లు కని పిస్తే ప్రజలు నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జగన్ పాలనలో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి కంటైనర్లలో డబ్బులు తరలించారని, ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత వైసీపీ నాయకులపై ఉందన్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామి పేరును కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించిన పార్టీ వైసీపీనేనని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మిక కుటుంబాలను పరామర్శించడానికి మంత్రి నారా లోకేష్ వెళ్లగా కొందరు యూనియన్ నాయకులు రాజకీయ నాటకాలకు తెరలేపడం బాధాకరమని పేర్కొన్నారు.

# క్యాన్సర్ ఆసుపత్రిలో బాలయ్య జన్మదిన వేడుకలు








- 22న రజతోత్సవాల ముగింపు సభ నిర్వహిస్తాం
- తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారు
- చైర్మన్, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ

హైదరాబాద్(చైతన్యరథం): బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ రజతోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని జూన్ 22న సాయంత్రం హైటెక్ సిటీలోని నొవాటెల్ హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు చైర్మన్, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వెల్లడించారు. క్యాన్సర్ ఆసుపత్రిలో బాల య్య జన్మదిన వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఆసుపత్రి సిబ్బంది పాల్గొనగా బాలయ్య కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2000లో ప్రారంభమైన సంస్థ 25 ఏళ్లు పూర్తి చేసుకుని క్యాన్సర్ ఆసుపత్రి ముందుకు సాగుతోందని ప్రస్థానాన్ని వివరించారు. గత సంవత్సరకాలంగా రజతోత్సవ వేళ పలు కార్య క్రమాలను నిర్వహించామని తెలిపారు. ఈ రజతోత్సవ కార్యక్ర మాల ముగింపు ఈ నెల 22న నిర్వహించబోయే భారీ కార్యక్ర మంతో ముగుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి.నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. వీరితో పాటూ కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహననాయు డు, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, తెలంగాణా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హాజరుకానున్నారని వెల్లడిం చారు. ఈ కార్యక్రమం ద్వారా 25 ఏళ్లు గడిచిన కాలాన్ని అవ లోకనం చేసుకుంటూ భవిష్యత్తులో హైదరాబాదు హాస్పిటల్ వద్ద నిర్మించనున్న సరికొత్త నార్త్ బ్లాక్, అమరావతిలోని తుళ్లూరు వద్ద నిర్మించనున్న హాస్పిటల్‌ను అనుకున్న గడువులోగా పూర్తి చేస్తా మని తెలిపారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందజే శారు. అనంతరం హైదరాబాదుకు చెందిన సీతారామరాజు అందించిన లక్షరూపాయల విరాళాన్ని స్వీకరించారు. తర్వాత త్రివేణి, కృష్ణవేణి స్కూళ్లకు చెందిన విద్యార్థులు సేకరించిన రూ.1,01,000 విరాళాలన్ని బాలకృష్ణకు అందజేశారు. అమరా వతిలోని తుళ్లూరు వద్ద నిర్మాణమవుతున్న నూతన హాస్పిటల్ నిర్మాణానికి కాకర్ల రాఘవేంద్రరావు అందించిన రూ.10 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో స్వీకరించారు.

# అమరావతి అభివృద్ధిలో మరో కీలక మైలురాయి

- **రూ.2,534 కోట్లతో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు**
- **ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణం**
- **2018 ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోద ముద్ర**
- **రెండేళ్ల పాటు నిరంతర ఫాలోఅప్ ఫలితం**
- **కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం**
- **కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**



న్యూఢిల్లీ: అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ కేం ద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.2,534 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిర్మాణాల బాధ్యతను కూడా కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ చేపట్టనుందని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ ఎంపీ అభ్యర్థి సానా సతీష్‌తో కలిసి పెమ్మసాని విలేక రులతో మాట్లాడారు. 2018లో అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రతిపాదనలు ముందుకు సాగకుండా నిలిచిపోయాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టులను మళ్లీ ప్రాధాన్యతగా తీసుకున్నాం. పాత అంచనాలు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేకపోవడంతో డీపీఆర్‌లను పూర్తిగా పునఃసమీక్షించి కొత్తగా రూపొందించాం. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగుల నివాస సముదాయాలను ఒకే ప్రాంతంలో ఆధునిక సదుపాయాలతో అభి వృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.

**కామన్ సెంట్రల్ సెక్రటేరియట్**

కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టు కోసం సుమారు రూ.1,299.08 కోట్లు మంజూరయ్యాయి. ఈ కార్యాలయ సము దాయం దాదాపు 23.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం కానుంది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఒకే ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల కార్యాలయాలు అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాల నిర్మాణానికి రూ.1,234.91 కోట్లు ఆమోదం లభించింది. ఈ నివాస సముదాయాలు 31.30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం లో 11 టవర్లతో నిర్మించబడనున్నాయి. ఆధునిక కమ్యూనిటీ హాల్స్, గ్రీన్ ఎనర్జీ సదుపాయాలు, శక్తి పొదుపు ప్రమాణాలతో ఈ నిర్మాణాలు రూపుదిద్దుకోనున్నాయి. ఉద్యోగుల అవసరాలకు అను గుణంగా వివిధ రకాల నివాస యూనిట్లు అందుబాటులో ఉంటా యి. ఈ రెండు ప్రాజెక్టుల మొత్తం విలువ సుమారు రూ.2,534 కోట్లు. ఈ ప్రాజెక్టుల ఆమోదం కోసం గత రెండేళ్లుగా నిరంతర ఫాలోఅప్ చేసినట్లు చెప్పారు. కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ మనోహర్ లాల్ ఖట్టర్ గారితో పలుమార్లు సమావేశమై ప్రాజెక్టు పురోగతిపై చర్చించాం.

**త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభం**

ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టును ఫాలోఅప్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఈ ప్రాజెక్టు సాధనలో సహకారం అందించారని పేర్కొ న్నారు. సీఆర్డీఏ అధికారులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ ఆమోదం సాధ్యమైందని తెలిపారు. నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రజా నిర్మాణ శాఖ (సీపీడబ్ల్యూడీ) చేపట్టనుంది. త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభించి నిర్మాణ పనులను వేగవంతం చేయనున్నామని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాలయ్యకు ఏపీటీఎస్ చైర్మన్ జన్మదిన శుభాకాంక్షలు



హైదరాబాద్ (చైతన్యరథం): నందమూరి బాలకృష్ణ నివాసంలో ఆయనను ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ మర్యాదపూ ర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాలయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. తెలుగు చిత్రసీమలో నాలుగు దశాబ్దాలకు పైగా తన అద్భుత నటనతో కోట్లాది మంది అభిమానుల హృద యాల్లో చెరగని ముద్ర వేసుకున్న బాలకృష్ణ ప్రజాప్రతినిధిగా కూడా విశేష సేవలు అందిస్తున్నారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం రహదారులు, మౌలిక సదుపాయాలు, తాగునీటి వసతులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే తన తల్లి పేరుతో స్థాపించబడిన బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా వేలాది మంది క్యాన్సర్ బాధితులకు నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో చేస్తున్న సేవలు ఆదర్శప్రాయంగా నిలిచాయి. సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని, సుఖసంతోషాలతో నూరేళ్ల జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.

## గొడ్డలిపార్టీ విషప్రచారాన్ని రైతులు నమ్మొద్దు

- **తప్పుదారి పట్టించేందుకు తోతాపురిపై దుష్ప్రచారం**
- **క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం**
- **వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక**



అమరావతి(చైతన్యరథం): తోతాపురి మామిడి రైతులను తప్పుదోవ పట్టిస్తూ వైసీపీ అనుబంధ సోషల్ మీడియా వర్గాలు, కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు చేస్తున్న విషప్రచారాలపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మామిడి కొనుగోళ్లు, పల్ప్ పరిశ్రమలకు సంబంధిం చిన అంశాల్లో ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసు కుని వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల్లో అసత్యాలు ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. రైతుల్లో అయోమయం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనే కుట్ర లో భాగంగానే ఈ తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడం, ప్రభుత్వంపై బురదజల్లడం, అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారిందని పేర్కొన్నారు. ఎవరు ఎంత దుష్ప్రచారం చేసినా ప్రభుత్వం రైతుల పక్షానే నిలుస్తుంది. ఆధారాలు లేకుండా అబద్ధాలు సృష్టించి వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో వైరల్ చేస్తే సహించేది లేదని హెచ్చరించా రు. అలాంటి వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. గత ఏడాది మామిడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వెంటనే స్పం దించి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. రైతులకు నష్టం జరగకుండా తీసుకున్న చర్యల వల్ల వేలాది మంది రైతులకు ఊరట లభించిందన్నారు. ఈ ఏడాది కూడా మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా, పరిశ్రమలతో సమన్వ యం ఉండేలా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. రైతుల పేరుతో రాజకీయాలు చేసే వైసీపీ నేతలు, సోషల్ మీడియా ముఠాలు అసత్య ప్రచారాలు మానుకో వాలని హితవు పలికారు. రైతుల ప్రయోజనాలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మామిడి రైతులు ఎవరూ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ అమ్మేయాలన్న నీచుడు జగన్‌రెడ్డి

**జరిగిన ప్రమాదంపై కూడా రాజకీయం సిగ్గుచేటు**
**వెన్నుపోటుకి..గొడ్డలి వేటుకు బ్రాండ్ అంబాసిడర్**
**ప్రభుత్వంపై కుట్రలు చేస్తే.. ఉపేక్షించేది లేదు**
**అలీబాబా 40 దొంగల్లా చిత్తూరు వైసీపీ నేతలు**
**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



చిత్తూరు(చైతన్యరథం): రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలి, ఎలా పెట్టుబడులు తీసుకురావాలి అనే లక్ష్యంతో కూటమి ప్రభు త్వం పని చేస్తుంటే.. ఎలా కుట్రలు చేయాలనే ఆలోచనతో జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించా రు. పలు సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి పని చేస్తుం టే.. రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఐదేళ్లు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ పేరుతో దగా చేసిన వారు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా నియామకాలు చేపడితే నీచ రాజకీయం చేస్తున్నారు. పేకా ట ఆడినోళ్లకు ఉద్యోగాలంటూ అవహేళన చేస్తున్నాడు. నంద్యాల లో వైఎస్ విగ్రహాన్ని వైసీపీ నేతలతో విరగ్గొట్టించి ప్రభుత్వం చేసిందని అంటూ నీచ రాజకీయానికి ప్రయత్నించాడు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి బాధపడు తుంటే అక్కడ కూడా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే మంత్రులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ వెళ్లి భరోసా ఇచ్చారు. మూడురోజుల తర్వాత వెళ్లిన జగన్ దిక్కుమా లిన ఆరోపణలు చేస్తున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మాలని జగన్ ప్రయత్నించిన విషయం నాటి సీన్ సుబ్రహ్మణ్యం బయటపెట్టారు. స్టీల్ ప్లాంట్ భూములు అమ్మి అప్పు లు తీర్చాలని అనేకసార్లు ప్రయత్నించాడు. అలాంటి వ్యక్తి ప్రమాదాన్ని కూడా రాజకీయంగా కుట్రలు వాడుకోవడం సిగ్గు చేటన్నారు. మద్య నిషేధం, జాబ్ క్యాలెండర్, పెన్షన్ వంటి అన్ని సంక్షేమ పథక విషయంలో ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు. ప్రతి హామీని తుంగలో తొక్కాడు. వెన్నుపోటుకు అసలు సిసలైన బ్రాండ్ అంబా సిడర్ జగన్‌రెడ్డేనని ధ్వజమెత్తారు.

**అమరావతిలో కేంద్ర సంస్థలకు ఆమోదం అభినందనీయం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం. అమరావతిలో పలు కేంద్ర సంస్థల ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం అభినందనీయం. రాష్ట్ర ప్రభు త్వ చిత్తశుద్ధితోనే ఇదంతా సాధ్యమైంది. కేంద్ర సంస్థలన్నీ ఒకే బిల్డింగ్‌లో ఏర్పాటు చేసేలా సెంట్రల్ సెక్రటేరియట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినందుకు అభినందనలు. గతంలో పాలకులు కేసుల మాఫీ కోసం ఢిల్లీకి వెళ్లారు. కానీ నేడు ఢిల్లీ నుంచి ఏపీకి ఏం పరిశ్రమ తీసుకురావాలి, ఎలా అభివృద్ధి చేయాలనే అజెండా తో వెళుతున్నామని తెలిపారు. అలీబాబా 40 మంది దొంగల్లా చిత్తూరు జిల్లా వైసీపీ ఎమ్మెల్యేలు ఐదేళ్లు వ్యవహరించారు. రెవెన్యూ, ఫారెస్ట్, మైనింగ్ రంగాల్లో పెద్దిరెడ్డి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. ఆడుదాం ఆంధ్రా, టీటీడీ లేఖల పేరుతో రావు దోపిడీ బెంజ్ కార్ల మాదిరి దూసుకుపోయింది. నారాయణస్వామి సమక్షంలో దేశం లోనే అతిపెద్ద లిక్కర్ స్కాం జరిగింది. ముఖ్యమంత్రి పీఏ పేరుతో ఏకంగా రూ.1500 కోట్ల ఆస్తులు కూడగట్టారంటే అసలు దొంగ ఏ స్థాయిలో దోచుకున్నాడో ప్రజలు అర్థం చేసుకోవాలి. చెవిరెడ్డి చెంచాగిరి.. తుమ్మలగుంట తిరుపతి దేవస్థానం దోపిడీ వరకు సాగింది. గత ఐదేళ్లు ఎలా దోచుకోవాలి. ఎలా దాచుకోవాలి అని ఎమ్మెల్యేలు ఆలోచిస్తే.. ఇప్పుడు ఎమ్మెల్యేలు ఎలా నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలి, ఎలా అభివృద్ధి చేయాలనే తపనతో పోటీపడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజా ల జగన్మోహన్, జిల్లా అధ్యక్షుడు షణ్ముగం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

**ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం: మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపు**



కాజులూరు(చైతన్యరథం): ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాదిగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. కాజులూరు మండలం గొల్లపాలెంలో మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే ఓటర్ల జాబితా ఖచ్చితంగా ఉండటం అత్యంత అవస రమని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు చేయడం, మరణించిన వారు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్లను తొలగించడం, అలాగే ఓటర్ల వివరాలను నవీక రించడం అని వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా మారుతుందని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. బూత్ స్థాయి కార్యకర్తలు, పార్టీ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన వారందరినీ ఓటర్ల జాబితాలో నమోదు చేయించాలని కోరారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని తెలిపారు. ప్రతిఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగస్వాములు అయి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# శ్రామికుల శ్రమకు గౌరవం

- వెలివెలలో ఉపాధి హామీ కూలీలకు భోజనాలు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు
- లక్ష్మీడ్రా ద్వారా మహిళలకు చీరల పంపిణీ



పాలకొల్లు (చైతన్యరథం): పేదల సేవే పరమావధిగా భావిస్తూ పాలకొల్లు నియోజకవర్గంలో ఉపాధి హామీ శ్రామికుల శ్రమను గుర్తించి గౌరవించడం తన బాధ్యతగా తీసుకున్నట్లు జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలో 45 రోజులుగా మండుటెండలో కష్టపడి పనిచేసిన శ్రామికులకు కార్యక్రమం ముగింపుగా ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసి వారితో సమయం గడిపారు. ఈ సంద ర్భంగా శ్రామికులతో మమేకమై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లక్కీ డ్రా ద్వారా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే మంత్రి ఇచ్చిన పిలుపుతో దాతల సహకారంతో గత 45 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు.

# వైసీపీ అబద్ధాలకు ఉరి!

- **తోతాపురి రైతు వెన్నంటి కూటమి**
- **బురద సాక్షికి స్ట్రాంగ్ కౌంటర్**

రాష్ట్రంలో తోతాపురి మామిడి రైతుల పొట్టగొట్టాలని చూస్తున్న వైసీపీ మాఫియా దౌర్భాగ్యపు కుట్రలను తిప్పికొడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతకు కొండంత అండగా నిలిచింది. తోతాపురి మామిడి సాగుపై సాక్షి పత్రిక వండివార్చిన 'తోతాపురికి ఉరి' అనే కథనం -కేవలం రాజకీయ కక్షతో, రైతుల్లో భయాందోళనలు సృష్టించడానికి అల్లిన పచ్చి అబద్ధాల పుట్ట మాత్రమే. గత పదేళ్లలో లేనివిధంగా పంట దిగుబడి రికార్డు స్థాయిలో పెరిగినా, అంతర్జాతీయ మార్కెట్ ఒడిదొడుకులున్నా -గుండె నిబ్బరంతో కూటమి ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించింది. ఫ్యాక్టరీల ద్వారా రూ.8 ఇప్పిస్తూ, మొత్తం రూ.12 గిట్టుబాటు ధరను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుంటే -ఓర్వలేని వైసీపీ పెయిడ్ సోషల్ మీడియా ముఠాలు, వారి సొంత పత్రిక విషపూరిత రాతలతో సమాజాన్ని నమ్మించాలని చూస్తున్నాయి. కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును జీర్ణించుకోలేకనే ఇలాంటి సిగ్గుమాలిన తప్పుడు ప్రచారాలకు తెరలేపారు.

**వైసీపీ 'సైకో'లకు కూటమి హెచ్చరిక**

తోతాపురి మామిడి కొనుగోళ్లు, పల్ప్ ఫ్యాక్టరీల అంశాలపై పనిగట్టుకుని వాట్సాప్ గ్రూపులు మరియు సోషల్ మీడియా వేదికల్లో కూటమి ప్రభుత్వంపై, ప్రజాప్రతినిధులపై అసత్య విషం చిమ్ముతున్న వైసీపీ పెయిడ్ బ్యాచ్‌లపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపనుంది. రైతుల్లో అలజడి సృష్టించి, వారి కష్టాన్ని కూడా రాజకీయ లబ్ధికి వాడుకోవాలనే నీచమైన కుట్రతోనే వైసీపీ ఈ దిగజారుడు 'ఫేక్' రాజకీయాలకు తెరలేపింది. అబద్ధాలను నిజాలుగా నమ్మించడం, ప్రజల్లో గందరగోళం సృష్టించి ప్రభుత్వంపై బురద జల్లడం వైసీపీకి పుట్టుకతో వచ్చిన అలవాటు. ఇకపై ఆధారాలు లేకుండా వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి వైరల్ చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, అలాంటి వారిని ఏరిపారేసి చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం ఖాయమని కూటమి ప్రభుత్వం సింహగర్జన చేసింది. వైసీపీ ముఠాలు ఎన్ని పిల్లి కూతలు కూసినా, ఎన్ని దౌర్భాగ్యపు ప్రచారాలు చేసినా -కూటమి సర్కార్ ఎల్లప్పుడూ రైతన్న పక్షానే నిలబడుతుందని తేల్చిచెప్పింది.

**'సిండికేట్' దోపిడీ కోసమే.. జగన్ ఆరాటం?**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు దారుణంగా దోపిడీకి గురయ్యారు. వైసీపీ నేతలకు చెందిన పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్‌గా మారి, రైతుల శ్రమను నిలువునా దోచేశాయి. కూటమి ప్రభుత్వం స్పష్టంగా కిలో రూ.8కి కొనుగోలు చేయాలని ఆదేశించినా -వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి చెందిన సంస్థ (ఇందులో పెద్దిరెడ్డి ఇందిర, సుధీర్ రెడ్డి డైరెక్టర్లుగా ఉన్నారు), అలాగే వైసీపీ నేత ప్రకాష్ రెడ్డికి చెందిన మరో కంపెనీ -రైతులకు కేవలం రూ.3 మాత్రమే ఇస్తూ నడ్డి విరుస్తున్నాయి. టాసా, సన్నిధి వంటి కంపెనీలతో కూడా చేతులు కలిపి దౌర్జన్యంగా తక్కువ ధరకే మామిడి కొంటూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులను రోడ్డున పడేస్తున్నారు. ఈ వైసీపీ మాఫియా దోపిడీని కప్పిపుచ్చుకోవడానికి, రైతు కష్టాన్ని దోచుకునేందుకే ఇప్పుడు జగన్ రెడ్డి సాక్షి పత్రికను అడ్డం పెట్టుకుని తప్పుడు ప్రచారాలు, డ్రామాలు ఆడుతున్నారని తోతాపురి రైతులు మండిపడుతున్నారు.

**వైసీపీ.. కూటమి -నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా**

గత వైసీపీ ఐదేళ్ల పాలనలో మద్దతు ధరల కోసం కేవలం రూ.880 కోట్లు విదిల్చి, మామిడి ధరలు కిలో రూ.4కి పడిపోయినా పరదాల వెనుక దాక్కున్న జగన్ రెడ్డి -అన్నదాతలను దళారుల దోపిడీకి వదిలేశారు. కానీ, కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే మామిడి, పొగాకు, కోకో, కాఫీ, మిర్చి, టమాటా, ఉల్లి రైతులకు మద్దతు ధరల కింద ఏకంగా రూ.1,200 కోట్లు అందించి కొండంత అండగా నిలిచింది. 2025-26 బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ కోసం కేటాయించిన రూ.300 కోట్లకంటే అదనంగా ఏకంగా రూ.588 కోట్లు ఖర్చు చేసి -పొగాకు రైతులకు రూ.240 కోట్లు, మామిడి రైతులకు రూ.190 కోట్లు, కోకో రైతులకు రూ.12 కోట్లు కేటాయించి నేరుగా పంటలను కొనుగోలు చేసింది. మిర్చి ధరలు పడిపోయినప్పుడు రూ.11,781.25 కనీస మద్దతు ధరతో కాపాడి, టమాటా రైతులకు "నో లాస్ -నో ప్రాఫిట్" విధానంతో సేవలందిస్తూ, ఉల్లి రైతులకు హెక్టారు పరిహారాన్ని రూ.25 వేల నుండి ఏకంగా రూ.50 వేలకు (రెట్టింపు) పెంచి రూ.128.33 కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. రాబోయే 2026-27 బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ కోసం ఏకంగా రూ.500 కోట్లు కేటాయించి రైతన్న కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు కూటమి ప్రభుత్వం సదా సిద్ధంగా ఉంటుందనడానికి ఇది నిదర్శనం.

**ఢిల్లీని కదిలించిన చంద్రబాబు చొరవ**

మామిడి రైతు కష్టాన్ని చూసి చలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు -కేంద్ర వ్యవసాయ మంత్రికి ప్రత్యేకంగా లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, గతంలో ఎన్నడూ లేని విధంగా తోతాపురి మామిడికి కూడా 'మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్' వర్తించేలా నిబంధనలు సడలింపజేశారు. దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం క్వింటాలు మామిడికి రూ.1,490 మద్దతు ధర ప్రకటించి, తన వంతుగా రూ.130 కోట్లు విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో ఈ భారాన్ని భరిస్తూ రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేస్తున్నాయి. అంతేకాదు, మ్యాంగో పల్ప్ మీద ఉన్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించాలని, ఫ్రూట్ జ్యూస్‌లపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదే.

**పొరుగు రాష్ట్రాల్లో 'కంటితుడుపు' -ఏపీలో 'సంతృప్తికరం'**

కర్ణాటకలో కిలో రూ.16 కొంటున్నారంటూ అప్పట్లో సాక్షి రాసిన రాతలు పచ్చి అబద్ధాలు. వాస్తవానికి కర్ణాటకలో మండీల దగ్గర కిలో రూ.2, ఫ్యాక్టరీలవద్ద రూ.4 మాత్రమే ఇస్తున్నారు. అది కూడా హెక్టారుకు 5 టన్నుల చొప్పున, గరిష్టంగా రూ.40 వేల పరిమితితో కేవలం నెల రోజులు మాత్రమే కొంటామని అక్కడి ప్రభుత్వం నిబంధన పెట్టింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎలాంటి పరిమితులు లేకుండా -రైతులు ఎంత పంట తెచ్చినా ఫ్యాక్టరీల ద్వారా రూ.8 ఇప్పిస్తూ, దానికి అదనంగా ప్రభుత్వం తరఫున రూ.4 కలిపి మొత్తం రూ.12 రైతుకు దక్కేలా చేస్తోంది.

**రికార్డు స్థాయిలో కొనుగోలు -నిరంతర పర్యవేక్షణ**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పారదర్శక విధానాల వల్ల చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో 50,922 మంది రైతుల నుండి రికార్డు స్థాయిలో 3,08,261 మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి కొనుగోళ్లు పూర్తయ్యాయి. ఇందులో చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల టన్నులు, తిరుపతిలో 45 వేల టన్నులు, అన్నమయ్యలో 16,400 టన్నులు కొనుగోలు చేశారు. మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడిని ఇతర రాష్ట్రాలకు విజయవంతంగా ఎగుమతి చేశారు. మూడు జిల్లాల కలెక్టరేట్లలో 'కమాండ్ కంట్రోల్ సెంటర్లు' ఏర్పాటు చేసి రోజువారీ కొనుగోళ్లను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. పార్లే ఆగ్రో, కోకా-కోలా, పెప్సీ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరిపి రైతుల నుండి నేరుగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంది.

జగన్‌రెడ్డి హయాంలో అప్పుల పాలై, పంటను రోడ్డుపై పారబోసిన మామిడి రైతు -నేడు చంద్రబాబు నాయకత్వంలో గిట్టుబాటు ధరతో, లాభాలతో సంతోషంగా ఉన్నాడు. సాక్షి పత్రిక ఎన్ని కుట్రపూరిత కథనాలు రాసినా, వైసీపీ నేతలు ఎన్ని డ్రామాలు చేసినా -తోతాపురి రైతులు నమ్మే పరిస్థితిలో లేరని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది.

**ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆరేళ్లుగా తోతాపురి మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడుల వివరాలు**

| సంవత్సరం | సాగు (ఎకరాల్లో) | దిగుబడి (లక్షల టన్నులు) |
|---|---|---|
| 2020-21 | 76,265 | 1.95 |
| 2021-22 | 81,265 | 2.02 |
| 2022-23 | 87,485 | 2.18 |
| 2023-24 | 1,05,510 | 2.63 |
| 2024-25 | 1,05,510 | 2.11 |
| 2025-26 | 1,00,060 | 5.08 |

**జగన్ రెడ్డి ఐదేళ్ల పాపాలను కప్పిపుచ్చుకునేందుకే -'సాక్షి' పత్రిక ఫేక్ న్యూస్**

వైసీపీ అబద్ధాల కర్మాగారమైన సాక్షి పత్రిక కేవలం తోతాపురి మామిడిపైనే కాదు -కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంపైనా రోజూ విషం చిమ్మడమే పనిగా పెట్టుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆక్వా రైతులను ఆదుకోవడానికి జోష్‌తో నిమిత్తం లేకుండా యూనిట్ విద్యుత్‌ను రూ.1.5లకే ఇస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే -దానిపైనా నాడు జగన్‌రెడ్డి పెట్టిన అడ్డగోలు నిబంధనలను కప్పిపుచ్చుకుంటూ అబద్ధాలు అల్లింది. అంతేకాదు, రైతులకు పెట్టుబడి సాయం అందించే 'అన్నదాత సుఖీభవ' పథకం నిధుల విడుదలపై, గ్రామాల్లో నిర్మిస్తున్న కొత్త సబ్‌స్టేషన్ల మౌలిక వసతుల పనులపై, మార్కెట్ కమిటీ సెస్ మరియు నీటి పన్నుల తగ్గింపులాంటి అనేక రైతు అనుకూల నిర్ణయాలపై కూడా సాక్షి పత్రిక పచ్చి అబద్ధాలతో కథనాలు వండివారుస్తోంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని రూ.1.12 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి, డిస్కంలను దివాళా తీయించిన తమ పాపాలను దాచిపెట్టి -ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా సాక్షి పత్రిక 'ఫేక్ న్యూస్' ప్రచారం చేస్తోందని, కానీ ఈ మైండ్ గేమ్స్ వేటినీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కూటమి సర్కార్ గట్టి కౌంటర్ ఇచ్చింది.

- బి నిర్మలాజ్యోతి,
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# జగన్... మీ శవ రాజకీయాలు ఆపండి

## ●ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి : ఎంపీ కలిశెట్టి



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులను పరామర్శించేందుకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీరుపై విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం పోయాక కూడా జగన్‌రెడ్డి తన “శవ రాజకీయాల” బుద్ధిని మార్చుకోలేదని, ప్రమాదాలను కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూడటం అత్యంత సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ.. జగన్ రెడ్డి తన ఐదేళ్ల తుగ్లక్ పాలనలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను చేతులారా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కంటికి కనిపించని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, ఇప్పుడే గుర్తొచ్చిందా? మీ ప్రభుత్వ హయాంలో స్టీల్ ప్లాంట్‌కు ముడిసరుకు అందకుండా చేసి, ఆర్థికంగా కుప్పకూల్చింది నిజం కాదా? మీ సొంత లాభాల కోసం, మీ అనుచరుల భూదాహం కోసం విశాఖ గడ్డపై కన్నేసి, ప్లాంట్ భూములను కాజేయాలని కుట్రలు పన్నింది మీరు కాదా? అని నిలదీశారు.

**ఆంధ్రుల హక్కును దెబ్బతీసిన కుట్రదారుడు**

లక్షలాది మంది త్యాగాలు, ‘విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు’ అనే ఉద్యమ స్ఫూర్తితో ఏర్పాటైన పరిశ్రమను జగన్‌రెడ్డి తన స్వార్థం కోసం తాకట్టు పెట్టాలని చూశారని ఎంపీ ధ్వజమెత్తారు. నాటి కూటమి పక్షాలు పార్లమెంట్‌లోనూ, వీధుల్లోనూ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం పోరాడుతుంటే, జగన్ మాత్రం తెరవెనుక ప్లాంట్ ప్రైవేటీకరణకు సహకరిస్తూ లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, ప్లాంట్‌ను సంక్షోభంలోకి నెట్టిన వ్యక్తి.. ఈరోజు కార్మికులపై ప్రేమ ఉన్నట్టు నటించడం హాస్యాస్పదమన్నారు.

**నిజమైన పరామర్శ కూటమి ప్రభుత్వం చేస్తోంది.**

ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తూ, ప్లాంట్ భద్రతపై సమీక్షలు జరుపుతున్నది ప్రస్తుత కూటమి ప్రభుత్వమని అప్పలనాయుడు స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం, ప్లాంట్ పునరుద్ధరణే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే, జగన్ రెడ్డి కేవలం శవాలపై పేలాలు ఏరుకునే చందంగా రాజకీయ మైలేజ్ కోసం పర్యటనలు పెట్టుకున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు చేసిన ద్రోహానికి గానూ జగన్మోహన్‌రెడ్డి మొదట ఉత్తరాంధ్ర ప్రజలకు, కార్మిక లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. భూముల కుట్రపై సమాధానం చెప్పాలి: వైజాగ్ పరిసరాల్లో మీ అనుచరులు చేసిన భూదందాలు, స్టీల్ ప్లాంట్‌ను బలహీనపరిచేందుకు చేసిన కుట్రలపై సమాధానం చెప్పిన తర్వాతే జగన్ విశాఖలో అడుగు పెట్టాలి. ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరు. మీ నకిలీ పరామర్శలను, మొసలి కన్నీళ్లను ఉత్తరాంధ్ర సమాజం, విశాఖ ఉక్కు కార్మికులు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కనబెట్టి, మీ తప్పులను ఒప్పుకుని క్షమాపణలు చెప్పండి అని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఘాటుగా హెచ్చరించారు.

# కార్యకర్తలు నైపుణ్యాలు పెంచుకోవాలి

## ● సూచించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం (చైతన్యరథం): మారుతున్న రాజకీయ పరిస్థితులకు తగ్గట్టు కార్యకర్తలు నైపుణ్యాలను పెంచుకోవడం కోసం పార్టీ పరంగా ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పోలింగ్ బూత్ నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు పార్టీ యంత్రాంగం మొత్తం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) విషయంలో పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. బుధవారం ఆనందపురం క్లస్టర్ - 3 శిక్షణ తరగతుల్లో మాట్లాడుతూ ఓటర్ లిస్టులో అవకతవకల కారణంగా ఎన్నికల ఫలితాలు తారుమారైపోతున్నాయని, పశ్చిమ బెంగాల్‌లో అనేక ఏళ్లుగా పోలవుతున్న బంగ్లాదేశీయులు, చొరబాటుదారుల ఓట్లను ఉదహరించారు. ఓటర్ లిస్టుల్లో చోటు చేసుకుంటున్న గందరగోళం కొన్ని పార్టీలకు వరంగా మారుతోందని పేర్కొన్నారు. నిజమైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తప్పుల్లేని ఓటర్ లిస్టు అందుబాటులోకి తీసుకురాగలిగితే ఎన్నికల పని సగానికి పైగా పూర్తయినట్టేనన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో.. అలాగే సాధారణ ఎన్నికల్లో బూత్ స్థాయుల్లో 2024 ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు రావాలని మంత్రి నారా లోకేష్ చెప్పిన విషయాన్ని అందరూ సవాల్‌గా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి పరిశీలకుడు మళ్ల సురేంద్ర, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, మీసాల సత్యనారాయణ, గంధ్రెడ్డి సోమినాయుడు, శ్రీకాంత్ రాజు, బి.ఆర్.బి. నాయుడు, పాండ్రంగి అప్పలరాజు, బమ్మిడి ఉమ, మహంతి శివాజీ, బలిరెడ్డి మల్లికార్జునరావు, అప్పల రాము, కాకర రమణ, ఎస్.ఐ.ఆర్. శిక్షకులు అనంత కృష్ణసాయి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కర్షకుడికే పెద్దపీట

# రైతన్న ముంగిటకు రాయితీ విత్తనం

## ●నిమ్మాడలో రాయితీపై విత్తనాల పంపిణీ ప్రారంభించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



నిమ్మాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రైతుల పక్షపాత ప్రభుత్వంగా తన చిత్తశుద్ధిని చాటుకుంటోంది. రానున్న ఖరీఫ్ సీజన్ (2026-27) లో రైతన్నలకు ఏ లోటూ రాకుండా ఉండేలా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి  కింజరాపు అచ్చెన్నాయుడు తన కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయాన్ని పండుగ చేసే దిశగా అడుగులు వేస్తూ, రాయితీపై వరి విత్తనాల పంపిణీకి ఆయన శ్రీకారం చుట్టారు.

**రాయితీతో విత్తనాలు**

సాగు ఖర్చును తగ్గించి రైతులకు అండగా నిలిచేందుకు, ప్రభుత్వం కిలో వరి విత్తనాలపై రూ. 10ల రాయితీని అందిస్తోంది. అలాగే, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన గిరిజన రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పిస్తూ 90% రాయితీని అమలు చేస్తోందని అన్నారు, శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఎక్కడా విత్తనాల కొరత రాకుండా ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించింది. ప్రస్తుతం జిల్లాలో ఏకంగా 31,058 క్వింటాళ్ల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు,  అన్నదాతలు విత్తనాల కోసం ఇబ్బందులు పడకుండా, వారి గ్రామాల్లోని ‘రైతు సేవా కేంద్రాల’ ద్వారానే అన్ని రకాల వరి విత్తనాలను అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**రైతులు నేరుగా వెళ్లి కొనుగోలు చేసుకోవచ్చు**

ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు: ఎల్-నినో పరిస్థితులను ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించేలా పచ్చిరొట్ట ఎరువులను ప్రోత్సహిస్తున్నారు. అలాగే ఎక్కడా యూరియా కొరత రాకుండా, జూన్ నెల నుంచే పారదర్శకంగా వారం ముందుగానే కూపన్లు జారీ చేసి ఎరువులు సరఫరా చేయనున్నారు. , విత్తనాలు మరియు ఎరువుల కొరత, బ్లాక్ మార్కెట్ దందాలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా అధికారులకు మంత్రి  అచ్చెన్నాయుడు గారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాలను జిల్లాలోని రైతన్నలు సద్వినియోగం చేసుకుని ఆనందంగా సాగు పనులు ప్రారంభించాలని ఆయన కోరారు.

**రైతు సోదరుల కొరకు అందుబాటులో ఉన్న వరి విత్తనాల రకాలు**

ఎంటీయు (MTU) వరి రకాలు: MTU-1061, MTU-1064, MTU-1121, MTU-7029, MTU-1318, MTU-1224, MTU-1262 (BPT) వరి రకాలు: BPT-5204 అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కింజరాపు హరి ప్రసాద్, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు, వెలమల విజయలక్ష్మి, పిఏసిఎస్ అధ్యక్షులు, వెలమల కామేశ్వరరావు, బోయిన గోవిందరాజులు, బోయిన శ్రీనివాస్, పినకాన అజయ్ కుమార్, టెక్కలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే జగన్ మోహన్ రావు, కోటబొమ్మాళి మండలం వ్యవసాయ అధికారి గోవిందరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్పీకర్ అయ్యన్న ప్రత్యేక పూజలు



జగ్గయ్యపేట (చైతన్యరథం): పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారిని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు బుధవారం దర్శించుకున్నారు.  ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడి కుమారుడు చింతకాయల విజయ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి చేరుకున్న స్పీకర్ కుటుంబ సభ్యులకు జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... ఎంతోకాలంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకోవాలని ఆకాంక్షించానని, నేడు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకునే అదృష్టం కలగడం ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. అన్న నందమూరి తారక రామారావు ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చానని, అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ ప్రజల ఆదరణతో ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా సహకారం అవసరమని స్పీకర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని పలు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరిస్తున్నాయని తెలిపారు. అలాగే, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో తమ వంతు కృషి చేస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడు విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింహాచలం రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావాలి: ప్రభుత్వ విప్ గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): సింహాచలం రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావాలని అధికారులకు ప్రభుత్వ విప్ గణబాబు సూచించారు. శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి గిరి ప్రదక్షిణ మహోత్సవంలోగా ఎన్ఎస్‌టీఎల్ నుండి సింహాచలం వెళ్లే ప్రధాన రహదారిని 40 అడుగుల మేర విస్తరించే పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, విశాఖపశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ అధికారులతో కలిసి ఈ రహదారి విస్తరణ, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ గణబాబు మాట్లాడుతూ.. గిరి ప్రదక్షిణ రోజున లక్షలాది మంది భక్తులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జూలై 28 లోపే పనులన్నీ పూర్తి కావాలన్నారు. సడగరం అప్పలనాయుడు మార్గ్ (రైల్వే స్టేషన్ అప్రోచ్ రోడ్) నుండి కొత్తపాలెం వరకు ఉన్న రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆయన పరిశీలించారు. ఈ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించి, రోడ్డును మరింత సులభతరం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమావతి, యాస్ సి ప్రవీణ్ కుమార్, ఈఈ ప్రసన్న, డిఈఈ లు, ఏఈ లు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా టీడీపీ నూతన కార్యాలయానికి స్థల పర్యవేక్షణ

**●66 ఏళ్లకు, 1.45 ఎకరాల స్థలాన్ని లీజుకు కేటాయించిన కూటమి ప్రభుత్వం**

**●స్థలాన్ని పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ**



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ సమీపంలోని పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఈ స్థలాన్ని బుధవారం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో జిల్లా టీడీపీ కార్యాలయాలకు ఒకే ప్రాతిపదికన స్థలాలను కేటాయించి భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా, కాకినాడ జిల్లా కార్యాలయం కోసం 1.45 ఎకరాల ప్రభుత్వ భూమిని 66 సంవత్సరాల పాటు, ఎకరాకు ఏడాదికి రూ. 1000 చొప్పున చెల్లించేలా పార్టీ జిల్లా అధ్యక్షుడి పేరిట జి.ఓ ఎం.ఎస్ నెంబర్ 340 ప్రకారం ప్రభుత్వం లీజుకు కేటాయించిందని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), వరుపుల సత్యప్రభ, మాజీ మంత్రి చిక్కల రామచంద్రరావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాలు మరియు అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలకు స్థలాలు కేటాయించి భవన నిర్మాణాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు నూతన హంగులతో ఈ కార్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.

# విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే ప్రధాన బలం

**● స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ప్రక్రియపై ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అవగాహన సదస్సు**



పార్వతీపురం (చైతన్యరథం): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)-2026 ప్రక్రియపై అవగాహన కల్పించేందుకుపార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రెండు విడతలుగా మండల మరియు మున్సిపల్ స్థాయి విస్తృత సమావేశాలు నిర్వహించారు. పార్వతీపురం మండల స్థాయి సమావేశం పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, పార్వతీపురం మున్సిపల్ స్థాయి సమావేశం పట్టణంలోని శ్రీవారి సన్నిధి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశాలకు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అధ్యక్షత వహించగా, నియోజకవర్గ పరిశీలకులు కోరాడ రాజాబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశాలకు జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 ప్రక్రియను పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా చట్టబద్ధమైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి బూత్ స్థాయిలో ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే ప్రధాన బలమని పేర్కొన్న ఆయన, అదే స్ఫూర్తితో ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు తమ పరిధిలోని బూత్‌ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, యూనిట్ మరియు బూత్ కన్వీనర్లు స్థానిక బీఎల్‌ఓలతో సమన్వయం చేసుకుని లింక్ కాని ఓటర్ల వివరాలను గుర్తించి వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్ సమయంలో పార్టీ ప్రతినిధులు ప్రజలకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ముందే నింపబడిన ఫారాలు మరియు ఖాళీ ఫారాల విషయంలో ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. బర్త్ సర్టిఫికెట్ లేని ఓటర్లకు ఎన్నికల సంఘం అనుమతించిన ప్రత్యామ్నాయ పత్రాల ద్వారా సహాయం అందించాలని సూచించారు. యువ ఓటర్ల నమోదు, అవసరమైన పత్రాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నియోజకవర్గంలో స్థిరపడిన అర్హులైన ఓటర్లకు అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేసేలా సహకరించాలని కార్యకర్తలకు సూచించారు. చట్టబద్ధమైన ఓటర్ల పేర్లను తప్పుగా తొలగించే ప్రయత్నాలు ఎక్కడైనా జరిగితే వెంటనే అభ్యంతరాలు నమోదు చేయాలని, అవసరమైతే ఈఆర్ఓ, ఏఈఆర్ఓ స్థాయిలో ఫిర్యాదులు చేయాలని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా ప్రతి ఓటు భద్రంగా ఉందో లేదో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు కోరాడ రాజాబాబు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నిర్మాణమే కీలకమని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి నాయకుడు, కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మంచి ప్రభుత్వానికి రెండేళ్లు... సంక్షేమాభివృద్ధిలో ఏపీ ముందంజ

**●కంచికచర్ల మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



కంచికచర్ల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కంచికచర్ల మార్కెట్ యార్డులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... గత రెండేళ్ల కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అలాగే నందిగామ నియోజకవర్గంలో గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా ప్రజలకు వివరించారు. తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, రైతు సంక్షేమం, మహిళా సాధికారత వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నందిగామ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# యువ క్రీడాకారుల భవిష్యత్తుకు బలమైన పునాది

**●నగరాన్ని జాతీయ క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే దిశగా అడుగు**

**●రూ.13.76 కోట్లతో ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన**

**●క్రీడా రంగ చరిత్రలో సువర్ణ అధ్యాయం**

**●ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి... ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలో క్రీడా రంగ అభివృద్ధికి మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు తీర్చిదిద్దే లక్ష్యంతో వి.ఎల్.పురం రైతు బజారు సమీపం (పాత లారీ స్టాండ్ స్థలం)లో రూ.13.76 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (అరీనా-2) నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు, విద్యార్థులతో కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ...** దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై విశ్వగురు స్థాయికి చేరుకుంటోందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ యువతను ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం "ఖేలో ఇండియా", "టాప్స్" వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రాజమహేంద్రవరం యువత దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇండోర్ స్టేడియం కల నేడు సాకారమవుతోందని పేర్కొన్న ఆమె... స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చొరవ, కమిషనర్ రాహుల్ మీనా సమన్వయంతో ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ...** రాజమహేంద్రవరం క్రీడా చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా క్రీడాకారులు కోరుకున్న ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను కూటమి ప్రభుత్వం కార్యరూపంలోకి తీసుకువచ్చిందన్నారు. "ఎంతో మంది వచ్చారు... ఎంతో మంది హామీలు ఇచ్చారు... కానీ మేము చేసి చూపించాం" అని పేర్కొన్న ఆయన... ఖేలో ఇండియా పథకం ద్వారా రూ.13.76 కోట్ల నిధులు తీసుకువచ్చిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కృషిని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అరీనా-1 నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.29 కోట్లు మంజూరు చేసిందని, ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తై త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. అలాగే అరీనా--3 నిర్మాణానికి కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి మరో రూ.10 కోట్ల నిధులు తీసుకొచ్చేందుకు ఎంపీ పురందేశ్వరి హామీ ఇచ్చారని వెల్లడించారు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

**●ఓటర్ల జాబితా సవరణపై విజయవాడ రూరల్ మండల టీడీపీ కార్యాలయంలో సమావేశం**

**●బూత్ స్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని పార్టీ పిలుపు**



గన్నవరం (చైతన్యరథం): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. నిడమానూరులోని విజయవాడ రూరల్ మండల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఓటర్ల నమోదు, సవరణలు, మార్పులు, చేర్పులపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశానికి గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకురాలు ఆకుల జయసత్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత జరుగుతున్న సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పార్టీ శ్రేణులు అత్యంత బాధ్యతతో తీసుకోవాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను గుర్తించి ఓటర్ల జాబితాలో చేర్చాలని, నివాస ప్రాంతాలు మారిన వారి వివరాలను సకాలంలో సవరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గన్నవరం, విజయవాడ రూరల్ ప్రాంతాల్లో జనాభా మార్పులు అధికంగా ఉంటాయని, ప్రతి బూత్ పరిధిలో బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకుండా చూడాలని తెలిపారు. ఓటు హక్కు నమోదు అనేది కేవలం ఎన్నికల ప్రక్రియ కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన బాధ్యత అని పేర్కొన్నారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డిజిటల్ విధానాలను వినియోగిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరిని జాబితాలో చేర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరలో మండల, క్లస్టర్ స్థాయిల్లో కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, అడ్డేపల్లి సాంబశివ నాగరాజు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై రాజకీయం చేయడం దుర్మార్గం

**●అబద్ధాల నానికి ప్రజల ముందు నిజాలు చెప్పే ధైర్యం ఉందా?**

**●కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి**



మచిలీపట్నం (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ప్రమాదం అత్యంత దురదృష్టకరమైన ఘటన. ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బాధితుల్ని ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తుంటే వైసీపీ మాత్రం శవ రాజకీయాలు చేస్తోందని కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ శవం దొరికితే అక్కడ రాజకీయం చేసే వైసీపీ నాయకులు, సాక్షి విలేకరులను వెంటబెట్టుకుని పేటీఎం బ్యాచ్‌తో దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. శవాలపై రాజకీయ పునాదులు ఏర్పరుచుకున్న వైసీపీ పార్టీకి తెలుగుదేశం పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. నారా లోకేష్ వ్యక్తిత్వం, ఆయన కుటుంబానికి ఇచ్చే గౌరవం, బాధితుల పట్ల చూపుతున్న మానవత్వం జగన్ మోహన్ రెడ్డికి అర్థం కావు. ఎందుకంటే వారి రాజకీయ సంస్కృతి వేరు. ప్రమాద బాధితుల ఖాతాల్లో ఇప్పటికే రూ.25 లక్షల చొప్పున పరిహారం జమ అయ్యింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. గతంలో విశాఖలో రాజధాని పెడతానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి, అదే సమయంలో స్టీల్ ప్లాంట్‌ను పోస్కోకు అప్పగించేందుకు ఉత్తర్వులు జారీ చేసి, నాన్-బైండింగ్ ఎంఓయూ చేసుకున్న విషయం ప్రజలు మర్చిపోలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్ల సహాయం అందించడంతో పాటు, అర్బన్ డెవలప్‌మెంట్ బకాయిలు చెల్లించబడాయి. రాష్ట్ర ప్రభుత్వం రివైవల్ ప్యాకేజీ కింద రూ.2,800 కోట్లు చెల్లించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క బ్లాస్ట్ ఫర్నేస్ మాత్రమే పనిచేస్తే, నేడు మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పనిచేసే స్థాయికి స్టీల్ ప్లాంట్ చేరుకుంది. గతంలో కేవలం 30 శాతం ఉత్పత్తి ఉంటే, ప్రస్తుతం 95 శాతం ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు.

తెలుగుదేశం పార్టీ జెండా మోసిన వాళ్ల ఇరిటేషన్‌కి గురౌతున్నారని వైసీపీ నాయకుడు పేర్ని నాని వ్యాఖ్యానించడం నీచమని, కార్యకర్తలను కాపాడుకునే ఏకైక పార్టీ టీడీపీ అని గురుమూర్తి తెలిపారు. మా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ ఉంది. వారి పిల్లల కోసం ఎన్టీఆర్ మోడల్ స్కూల్స్ ఉన్నాయి. కార్యకర్తలకు కష్టం వస్తే కార్యకర్త సంక్షేమ నిధి ఉంది. "నీ దగ్గర జెండా మోసినోడు జెండా కర్రలాగే ఉంటాడు... మా దగ్గర జెండా మోసినోడు అజెండా సృష్టిస్తాడు" అని వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. రేషన్ బియ్యం తరలింపు కేసులో పేర్ని నాని జైలుకు పోవడం ఖాయమని గురుమూర్తి వ్యాఖ్యానించారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికే రాజ్యసభ సీట్లు

**● అంకితభావంతో సేవ చేసిన భాష్యం రామకృష్ణకు దక్కిన గుర్తింపు**

**● ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవ చేసిన భాష్యం రామకృష్ణకు రాజ్యసభ అవకాశం దక్కడం శుభపరిణామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, గళ్ళా రామచంద్రరావులు రాజ్యసభ అభ్యర్థి భాష్యం రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... భాష్యం రామకృష్ణ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎన్నో సంవత్సరాలుగా అండగా నిలుస్తూ వచ్చారని పేర్కొన్నారు. "నేను ఉన్నాను" అనే భరోసాను ప్రతి సందర్భంలోనూ కల్పిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.

# ప్రభుత్వానికి ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ధన్యవాదాలు

గుంటూరు (చైతన్యరథం): ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను రెవెన్యూ అండ్ ఎండోమెంట్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడంపై ఏపీ అర్చక సేవా సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ఈడబ్ల్యూఎస్ వెల్ఫేర్ నుండి ఏపీ రెవెన్యూ, ఎండోమెంట్స్‌కి బదలాయించటంపై ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు జారీ చేయడంపై రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయని, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గానికి అనేక సంక్షేమ పథకాలు అందించటానికి సులభతరం అవుతుందన్నారు.

# చంద్రబాబు అంటేనే సంక్షేమాభివృద్ధి : ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబు అంటే సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడుకుంటారని, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, వైఎస్.జగన్ అంటే సంక్షోభం, దోపిడి గుర్తుకు వస్తాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ కేపీ నగర్‌లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... తూర్పు నియోజకవర్గంలో ప్రశాంతంగా ఉండే ప్రాంతం కేపీ నగర్ అని చెప్పారు. కాలనీలో సిమెంట్ రోడ్లు కావాలని స్థానికులు అడుగుతున్నారని, వారి కోరిక మేరకు సాధ్యమైనంత వరకు సిమెంట్ రోడ్ల నిర్మాణం చేయిస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకునేందుకు కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించి సమస్యను స్వయంగా పరిశీలించానని తెలిపారు. త్వరలోనే కార్పొరేషన్ అధికారులతో కలిసి మున్సిపల్ కమీషనర్‌ను కలిసి చర్చించి ఇక్కడి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.

**చంద్రబాబు అంటే సంక్షేమం, అభివృద్ధి, వైఎస్.జగన్ అంటే సంక్షోభం, దోపిడి**

వైఎస్.రాజశేఖరెడ్డి మరణం, వైఎస్.వివేకానందరెడ్డి మరణంపై ఇప్పటికైనా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన సమాధానం చెప్పాలన్నారు. తల్లి వైఎస్.విజయలక్ష్మి, చెల్లి వైఎస్.షర్మిల అడుగుతున్న ప్రశ్నలకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పీఏకు ఐదు వేల కోట్ల రూపాయలతో పాటుగా వేల కోట్ల రూపాయాల వ్యాపారాల్లో వాటాలు అతనికి ఎక్కడ నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# తాగునీటి వ్యవస్థ బలంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది

**●పట్టణంలో రూ.52 లక్షలతో నిర్మించనున్న తాగునీటి పైపు లైన్ నిర్మాణ పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన**



చిలకలూరిపేట (చైతన్యరథం): తాగునీటి సరఫరా, నిర్వహణ వ్యవస్థలు బలంగా, మెరుగ్గా ఉంటేనే ప్రజలకు సురక్షితమైన తాగునీరు లభిస్తుందని, దాంతో వారి ఆరోగ్యం బాగుంటుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 8, 12 వార్డుల్లో రూ.52 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన తాగునీటి వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు, స్థానిక నాయకులతో కలిసి ప్రత్తిపాటి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మునిసిపాలిటీల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. గత పాలకులు ఐదేళ్లలో పట్టణంలో చేయలేని అభివృద్ధిని చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం, కేవలం 20 నెలల్లోనే చేసి చూపిందన్నారు. ఎవరు మాటల నాయకులో.. ఎవరు చేతల నాయకులో ప్రజలు గ్రహించాలని, స్థానిక ఎన్నికల్లో మొత్తం వార్డులు కూటమిపార్టీలే క్లీన్ స్వీప్ చేసేలా జనం తీర్పు ఉండాలని ప్రత్తిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు ముల్లా కరిముల్లా, షేక్ వాహబ్, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, షేక్ అజారుద్దీన్, దరియావలి, అబ్దుల్ మజీద్, పిల్లి లెనిన్, గేరా రాము, జాషువా, బాజీ, బారి, బీడింగ్ కరిముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడి పి.ఎ.సీఎస్ సభ్యులకు రూ.25 లక్షల డివిడెంట్లు

**●రైతులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



మైలవరం (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులకు రూ.25,00,814ల డివిడెంట్లు మంజూరయ్యాయి. బుధవారం గొల్లపూడి పి.ఎ.సీఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు రైతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ సహకార సంఘాలు లాభాల్లో నడవడం హర్షణీయమన్నారు. రైతులకు డివిడెంట్లు ఇవ్వడం ద్వారా సహకార స్ఫూర్తి పెరుగుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి, వ్యవసాయాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. పి.ఎ.సీఎస్‌లను బలోపేతం చేసి రైతులకు మరిన్ని సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు వడ్డీలేని రుణాలు, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నామని వివరించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు వెన్నెముక లాంటివని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించిన రైతులను ఎమ్మెల్యే అభినందించారు. పి.ఎ.సీఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు, ఎరువుల విక్రయాలు పారదర్శకంగా జరుగుతున్నాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు బాలయ్య జన్మదిన వేడుకలు



గుంటూరు (చైతన్యరథం): నటవారసత్వానికి నిలువెత్తు నిదర్శనం నందమూరి బాలకృష్ణ అని గుంటూరు తూర్పు కూటమి నాయకులు కొనియాడారు. సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు తూర్పు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తొలుత పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు నట వారసత్వంగా సినీ పరిశ్రమలోకి ప్రవేశించిన బాలకృష్ణ తనదైన నటనాశైలితో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. బాలకృష్ణ నడకలోనే రాజసం ఉందని, డైలాగుల్లో పౌరుషం కనిపిస్తుందని చెప్పారు. ప్రజా సేవకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించి జనాదరణ పొందారని తెలిపారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎందరో అభాగ్యులకు ఆరోగ్యాన్ని ప్రసాదించిన గొప్ప మానవతావాది బాలయ్య అని కొనియాడారు. తెలుగు సినిమా చరిత్రలో బాలయ్య బాబు ఒక ప్రభంజనమని చెప్పారు. తాతమ్మ కల చిత్రంతో బాలనటుడిగా వెండితెరకు పరిచయమైన బాలకృష్ణ, అతి తక్కువ కాలంలోనే కథానాయకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్నారన్నారు. సాంఘిక, పౌరాణిక, జానపదం, చారిత్రకం ఇలా ఏ పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయడం బాలయ్యకు వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. బాలకృష్ణది అన్‌స్టాపబుల్ ఎనర్జీ అని చెప్పారు.

# ఘనంగా బాలయ్య పుట్టినరోజు వేడుకలు

**కార్యక్రమంలో పాల్గొన్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి**

నెల్లూరు (చైతన్యరథం): నందమూరి బాలకృష్ణ అభిమానాన్ని, నమ్మకాన్ని పొందటం తన అదృష్టమని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు.. ఆయన వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని వెల్లడించారు. నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలతో ఎన్టీఆర్ భవన్ కళకళలాడింది. కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. పలుచోట సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు..బాలకృష్ణ అభిమానులు, టీడీపీ నేతలతో చీ= భవన్ కిక్కిరిసింది.. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడారు. బాలకృష్ణ మనస్తత్వం ఎవ్వరికీ ఉండదని.. నమ్ముకున్న వారికోసం ఎంత దూరమైనా వెళ్ళే నైజం ఆయనకే సొంతం అన్నారు. తాను కూడా ఆయన బాటలో ప్రయాణం సాగిస్తున్నట్లు వివరించారు. గొంతులో ప్రాణం ఉన్నంత వరకు నమ్ముకున్న వారికి అండగా ఉంటానన్నారు. ఇక్కడ నుంచి రాజకీయాలు చేస్తాననీ.. పార్టీ కోసం చివరి శ్వాస వరకు పోరాటం చేస్తుంటా అని వెల్లడించారు.. వైసీపీ హయంలో నన్ను చంపాలని చూశారనీ.. తన కొడుకే బతికించాడని అన్నారు. శ్రమ, కష్టపడే తత్వం ఉన్నప్పటికీ.. విధి రాత సరిగా లేకపోవడంతోనే ఎమ్మెల్యే అవ్వలేక పోయానని తన మనసులోని భావాలను అందరితో పంచుకున్నారు..టీడీపీకి రాబోయే జనరేషన్ స్ట్రాంగ్ గా ఉందని.. కోటంరెడ్డి కుమారుడు ప్రజయ్ సేనా రెడ్డి చాలా చక్కగా మాట్లాడుతున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.. బసవ తారకం ద్వారా ఎంతో మందికి పునర్ జన్మ ప్రసాదించిన గొప్ప వ్యక్తి బాలకృష్ణ అని ఆయన కొనియాడారు..ఇప్పుడు ఉన్న చాలా మంది ఎమ్మెల్యేలు మంత్రులు గతంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనుచరులే అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. విద్యార్థి రాజకీయాలలో ఆయన ఎంతోమందికి రాజకీయ పాఠాలు నేర్పారని గుర్తు చేశారు. తన లాగే కోటంరెడ్డి ఇప్పటికే రెండు, మూడు సార్లు ఎమ్మెల్యే అవ్వాల్సిందని.. దురదృష్టం అది జరగలేదన్నారు.. వచ్చే ఎన్నికల్లో కోటంరెడ్డి కచ్చితంగా ఎమ్మెల్యేగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు..ఎన్ని కష్టలొచ్చినా.. పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడూ బాలకృష్ణకు అభిమానిగా ఉన్న నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అని వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు.. గొప్ప నటులుగా మాత్రమే కాకుండా.. క్యాన్సర్ బారిన పడిన వారిని కాపాడే గొప్ప మనసున్న వ్యక్తి బాలకృష్ణ అని ఆయన కొనియాడారు.. లక్షల కుటుంబాలలో వెలుగులు నింపి తండ్రికి తగ్గ తనయుడిగా బాలయ్య పేరు గడించారని అన్నారు. రాష్ట్రంలో ఉండే ప్రతి యువతకు బాలకృష్ణ ముద్దుల మావయ్య అని వెల్లడించారు.. వైసీపీ హయంలో పార్టీ కోసం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు..సినీ, రాజకీయ రంగంలో బాలకృష్ణ తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ నియోజకవర్గ టీడీపీ నేతలు, బాలకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..





# ఎస్ఐఆర్‌పై క్లస్టర్ల వారీగా సమీక్షలు

కనిగిరి (చైతన్యరథం): శాసనసభ్యుడు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి మండలం క్లస్టర్ 05 క్లస్టర్ 06 పరిధిలో ఓటర్ అవగాహన కార్యక్రమంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్ షాప్ బాగంగా కనిగిరి మండలంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి క్లస్టర్ ఇంచార్జి యూనిట్ ఇన్చార్జి బూత్ ఇంచార్జికి కనిగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి దిశ నిర్దేశం చేశారు. మండల నాయకులు కార్యకర్తలు.. క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొన్నారు

**దోర్నాలలో....**

దోర్నాల మండల కేంద్రంలో రెండో బుధవారం టీడీపీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి పనులు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై చర్చించారు. అలాగే కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే పలు తీర్మానాలు చేయగా వాటిని రాష్ట్ర పార్టీ ఆఫీస్ కి పంపనున్నామని, అలాగే సమావేశ వివరాలను వీఎ ఎఞా యాప్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ షేక్ మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, కాశయ్య, చంటి, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దారవీడులో..**

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పెద్దరవీడు మండల కేంద్రంలో టీడీపీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి పనులు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై చర్చించారు. అలాగే కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలపై సమీక్ష నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి రూ.5 లక్షల టీడీపీ పరిహారం

దోర్నాల (చైతన్యరథం): ఎగువ చర్లోపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పాముల విజయ భాస్కర్ మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబానికి టీడీపీ అండగా నిలిచింది. కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేసింది. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, దేవయ్య, బట్టు రమణారెడ్డి తదితరులు బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టకాలంలో బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా తోడుంటుందని తెలిపారు.





# నిరుద్యోగ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

**టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్సన్ బాబు**

యర్రగొండపాలెం (చైతన్యరథం): పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగులందరికీ ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ప్రతి ఒక్కరికీ ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కంచిబాబు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ విజయకుమారి, కంపెనీల ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం

**ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్**

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): గాంధీనగర్ లోని ఆర్ఎస్ఎన్ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన నూర్ భాషా విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల వేదిక కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం విద్యతోనే పేదరికాన్ని నిర్మూలించగలమని పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో తాలిం ఏ కార్యక్రమాన్ని తీసుకొచ్చామని, అందులో 250 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ఇక్కడ ఉన్న విద్యార్థుల్లో కూడా ఇద్దరు టాలెంట్ టెస్టులో ప్రతిభ సాధించారని తెలిపారు. గొప్ప ధనవంతుల పిల్లలు ఏ విద్యాసంస్థల్లో అయితే చదువుతారో అదే విద్యాసంస్థల్లో ఈ 250 మందిని చదివిస్తున్నామని అన్నారు. విద్యతోనే సమాజం బాగుపడుతుందని, ఈ 250 మంది ఉన్నత స్థానానికి చేరి వీరు మరో 250 మందికి చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## సమస్యలపై టీడీపీ మండల స్థాయి సమావేశంలో చర్చ

ఒంగోలు (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఒంగోలు మండల కేంద్రంలో టీడీపీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి పనులు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై కూడా చర్చించారు. కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలపై సమీక్ష నిర్వహించారు.

**కొండపిలో..**

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కొండపి మండల కేంద్రంలో టీడీపీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి పనులు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై చర్చించారు. అలాగే కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలపై సమీక్ష నిర్వహించారు.



# ఘనంగా నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు

## చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసిన మంత్రి సంజీవరెడ్డిగారి సవిత

పెనుకొండ (చైతన్యరథం): ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పెనుకొండ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత ఆధ్వర్యంలో 66వ జన్మదినాన్ని గుర్తుచేస్తూ 66 మంది చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లను పంపిణీ చేశారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఈ సహాయాన్ని అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ప్రజాసేవా కార్యక్రమాలు, హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న సేవలను నాయకులు కొనియాడారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, బాలకృష్ణ సేవా దృక్పథానికి గుర్తుగా నిరుపేదలకు తోపుడు బండ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలను కల్పించి వారి జీవనోపాధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ఎన్ఆర్ఈజీఎస్ పనుల పరిశీలన

## అధికారులతో కార్యచరణపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష

రాప్తాడు (చైతన్యరథం): జిల్లా నీటి నిర్వహణ సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో సాంప్రదాయ జల వనరుల పునరుద్ధరణ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా వాటర్ షెడ్ డెవలప్మెంట్ కాంపోనెంట్, ప్రధాన మంత్రి కృషి శిచాయి యోజన 2.0కార్యక్రమం ద్వారా 50లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అభివృద్ధి చేయడానికి ఎంపిక చేసిన, అనంతపురం రూరల్ మండలం, సోమలదొడ్డి పంచాయతీ పరిధిలోని పాములరాయి మైనర్ ఇరిగేషన్ చెరువును అధికారులతో కలిసి రాప్తాడు శాసన సభ్యురాల పరిటాల సునీతమ్మ సందర్శించారు. ఈ పథకంలో ప్రధానంగా చెరువు కట్టను విస్తరించి, బలోపేతం చేయడం, వాకింగ్ ట్రాక్ ను నిర్మించడం, సోలార్ లైట్లు ఆర్సీసీ బెంచీల ఏర్పాటు, పిల్లల పార్కు, ఓపెన్ ఎయిర్ జిమ్ పరికరాల ఏర్పాటు విషయాలపై అధికారులతో రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత చర్చించారు.




# ఎస్ఐఆర్‌పై సీరియస్‌గా పని చేయాలి: మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): పట్టణంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గారు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానుందని, క్షేత్రస్థాయిలో ప్రతి నాయకుడు, కార్యకర్త అప్రమత్తంగా ఉండి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీల పరిశీలన, డ్రాఫ్ట్ ఓటరు జాబితా పరిశీలన, అభ్యంతరాల నమోదు తదితర అంశాలపై సమావేశంలో సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం సాధారణ ప్రక్రియ అని, 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుతం ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీలోపు రెండు దఫాలుగా ఓట్ల మ్యాపింగ్ జరుగుతుందని, అనంతరం 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందని వివరించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనిచేయాలని మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ విషాదంపై

# వైసీపీ శవ రాజకీయాలు మానుకోవాలి

## రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు ధ్వజం



రాయచోటి, (చైతన్యరథం): విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన విషాదకర అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం అత్యంత దురదృష్టకరమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి విషాద ఘటనలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం అత్యంత బాధ్యతారాహిత్యమని, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నాయకత్వం చేస్తున్న వ్యాఖ్యలు, ఆరోపణలు పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని మండిపడ్డారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం బాధిత కుటుంబాల దుఃఖాన్ని ఉపయోగించుకోవాలని చూడటం దుర్మార్గమైన చర్య అని, జగన్‌మోహన్ రెడ్డి అనుసరిస్తున్న తీరు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను కలిగిస్తోందని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో నిజాయితీగా నిలబడటానికి బదులు, ప్రతి విషాదాన్ని రాజకీయ వేదికగా మార్చుకోవడం వైసీపీకి అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతాయుత వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కార్యక్రమాలను రద్దు చేసుకుని సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు స్వయంగా బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పడం కూటమి ప్రభుత్వ మానవతా దృక్పథానికి నిదర్శనమన్నారు .ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయ విమర్శలు చేయకుండా బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని, ప్రజల ప్రాణాలతో రాజకీయాలు చేసే సంస్కృతిని ప్రజలు ఎన్నడూ సమర్థించరని స్పష్టం చేశారు. "విషాద ఘటనల్లో కూడా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించే వారిని ప్రజలు ఇప్పటికే తిరస్కరించారు. 2024 ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. ప్రజా తీర్పును గౌరవించకుండా అదే ధోరణి కొనసాగిస్తే భవిష్యత్తులో మరింత గట్టి సమాధానం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని ప్రసాద్ బాబు హెచ్చరించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు.



జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో పాల్గొన్న కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి

ప్రవాసాంధ్ర

చైతన్యరథం

# ఖండాంతరాల్లో జై బాలయ్య





## యూకేలోని లెస్టర్, కోవెంట్రీ నగరాల్లో...

**లెస్టర్, కోవెంట్రీ (యూకే):** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లెస్టర్ నగరంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. వివిధ నగరాల నుంచి వచ్చిన వందలాది మంది అభిమానులు కేక్ కట్ చేసి బాలయ్యపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్లతో ర్యాలీ నిర్వహించారు. "అఖండ తాండవం" నృత్య ప్రదర్శనతో పాటు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలకృష్ణకు అంకితంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మరోవైపు కోవెంట్రీ నగరంలోనూ నటసింహం



బాలకృష్ణ పుట్టినరోజును ఆయన అభిమానులు వేడుకగా జరిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తమ అభిమాన నటుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సింగపూర్‌లో జై బాలయ్య టీమ్ ఆధ్వర్యంలో...

**సింగపూర్:** నటసింహం నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలను జై బాలయ్య టీమ్ ఆధ్వర్యంలో సింగపూర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. సరిగమ గ్రాండ్ వేదికగా జరిగిన వేడుకకు తేజస్వి పొడపాటి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినీ, రాజకీయ, సేవా రంగాల్లో బాలకృష్ణ చేసిన కృషిని కొనియాడారు. విదేశీ గడ్డపై అభిమానులు ఇంత ఘనంగా వేడుక నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలకృష్ణ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేశారు. బాలకృష్ణ సినీ ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జై బాలయ్య టీమ్ సింగపూర్ ప్రతినిధులు మాట్లాడుతూ "మకుటం లేని మహారాజు, నటసింహం నందమూరి బాలకృష్ణ



జన్మదిన వేడుకలను సింగపూర్‌లో అత్యంత ఘనంగా నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. బాలయ్య బాబు పట్ల ఉన్న అభిమానాన్ని ఇలాగే కొనసాగిస్తాం' అని తెలిపారు. జై బాలయ్య... జై జై బాలయ్య అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## టీటీఏ మెగా కన్వెన్షన్

### జూలై 17-19 వరకు ప్రత్యేక 'రీల్స్ కాంటెస్ట్'

**కరోలినా:** అమెరికాలోని తెలుగు సమాజం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'టీటీఏ మెగా కన్వెన్షన్ 2026'ను పురస్కరించుకుని నిర్వాహకులు కంటెంట్ క్రియేటర్ల కోసం ఒక ప్రత్యేకమైన 'రీల్స్ పోటీ' ప్రకటించారు. జులై 17 నుంచి 19వ తేదీ వరకు నార్త్ కరోలినాలోని షార్లెట్ కన్వెన్షన్ సెంటర్లో జరిగే ఈ మహాసభల విశిష్టతను చాటి చెప్పేలా క్రియేటర్లు వీడియోలు రూపొందించాలని కోరారు.


పోటీలో పాల్గొనే విధానం:
టీటీఏ కన్వెన్షన్ ఈవెంట్లను హైలైట్ చేస్తూ క్రియేటివ్ రీల్స్ రూపొందించాలి.
పోస్ట్ చేసే సమయంలో @ttaconvention2026, @ttausa1, , @ttacharlotte అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీలతో కొలాబరేట్ అవ్వాలి.
#TTAMegaConvention2026, #TTAConvention2026ReelsContest అనే హ్యాష్‌ట్యాగ్‌లను తప్పనిసరిగా ఉపయోగించాలి.
క్రియేటర్లకు ఉచిత జనరల్ అడ్మిషన్ పాస్..

5వేల కంటే ఎక్కువ ఫాలోవర్లు ఉండి అర్హత కలిగిన రీల్స్ సమర్పించే క్రియేటర్లకు ఉచిత జనరల్ అడ్మిషన్ పాస్ లభిస్తుంది. మొదటి ముగ్గురు విజేతలకు ప్రత్యేకమైన టీటీఏ మెమెంటోలు, వీఐపీ యాక్సెస్ పాస్‌లు, సెలబ్రిటీలతో నేరుగా కలిసే అవకాశం కల్పిస్తారు. ఈ పోటీకి ఎంట్రీలను సమర్పించడానికి చివరి తేదీ జులై 5. ఎంత త్వరగా రీల్స్ పోస్ట్ చేస్తే అంత ఎక్కువ రీచ్ లభిస్తుందని, క్రియేటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# అమెరికాలో తెలుగు తేజం

### 'ఏఐ స్మార్ట్ కేన్' ఆవిష్కరణతో సత్తా చాటిన ఇషాన్వి

### జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి సొంతం









**ఫ్లోరిడా:** అమెరికాలోని ఫ్లోరిడాలో గల స్టెయిన్‌బ్రెన్నర్ స్టెర్లింగ్‌బెన్నర్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న తెలుగు విద్యార్థిని ఇషాన్వి సబ్నివీసు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటింది. ప్రతిష్ఠాత్మక 'ఇన్వెన్షన్ కన్వెన్షన్ యూఎస్ నేషనల్స్' పోటీల్లో ఆమె ద్వితీయ బహుమతి సొంతం చేసుకుంది. దేశవ్యాప్తంగా 35 రాష్ట్రాల నుంచి దాదాపు మూడు లక్షల మందికిపైగా విద్యార్థులు పోటీపడిన ఈవెంట్‌లో ఇషాన్వి ఈ ఘనత సాధించింది.

దృష్టి లోపం ఉన్నవారు (visually impaired) ఎవరి సహాయం లేకుండా, స్వతంత్రంగా, సురక్షితంగా ప్రయాణించేందుకు వీలుగా ఇషాన్వి ఒక అద్భుతమైన 'AI-ఎనేబుల్డ్ స్మార్ట్ కేన్' (Smart Cane)ను రూపొందించింది. ఈ ప్రాజెక్ట్‌కు ఇప్పటికే పేటెంట్ (Patent) దరఖాస్తు ప్రక్రియ నడుస్తోంది. యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడాలో జరిగిన ప్రాంతీయ పోటీలతో ప్రారంభమైన ఆమె ప్రయాణం జాతీయ స్థాయిలో మెరిసే వరకు సాగింది.

స్మార్ట్ కేన్ (Smart Cane) ప్రత్యేకతలివే...
- చుట్టుపక్కల వాతావరణాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తుంది.
- ఇంటర్నెట్ అవసరం లేకుండా డివైస్‌లోనే లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (LLMs) ద్వారా సమాచారాన్ని ప్రాసెస్ చేస్తుంది.
- బ్లూటూత్ ఇయర్ పీస్ ద్వారా నడవాల్సిన మార్గాన్ని వాయిస్ రూపంలో నిర్దేశిస్తుంది.
- ఇంటర్నెట్ లేని గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోనూ ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది.
- మార్గంలో ఉన్న అడ్డంకులను ముందుగానే గుర్తిస్తుంది.
- తప్పుడు గుర్తింపులను తగ్గించి కచ్చితమైన సమాచారాన్ని ఇస్తుంది.
- ప్రమాద సమయంలో కేవలం ఒకే ఒక్క టచ్‌తో అత్యవసర కాల్స్ చేసుకునే సదుపాయం ఉంది.

ఇషాన్వి కేవలం సాంకేతిక ఆవిష్కరణలకే పరిమితం కాకుండా... దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మద్దతుగా 'క్రానిక్ కనెక్ట్' (Chronic Connect) అనే నాన్-ప్రాఫిట్ కమ్యూనిటీని కూడా స్థాపించి సేవలందిస్తోంది.

ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావడంలో హైదరాబాద్‌కు చెందిన టెక్నాలజీ స్టార్టప్ 'క్వాడ్రిక్ ఐటీ' (Quadrik IT) కీలక పాత్ర పోషించింది. ఈ సంస్థ యువ ఆవిష్కర్తలకు AI, టెక్నాలజీ రంగాల్లో మార్గదర్శకత్వం, సాంకేతిక సహాయం, మెంటరింగ్ అందిస్తూ వారి ఆలోచనలను నిజమైన పరిష్కారాలుగా మార్చడంలో సహాయపడింది.

ఈ విజయంపై ఇషాన్వి స్పందిస్తూ.. "ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సమాజానికి గర్వకారణం" అని సంతోషం వ్యక్తం చేసింది. ఈషాని సాధించిన విజయం పట్ల ప్రవాస తెలుగువారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు. విజయమే నిదర్శనం.




## ఆగస్టు 7, 8 తేదీల్లో 'యూత్ ఇన్నోవేషన్, లీడర్‌షిప్ ఫెస్టివల్

**హ్యూస్టన్:** హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి (TCA) తన స్వర్ణోత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో రోసెన్‌బెర్గ్, టెక్సాస్‌లోని 'ఫోర్ట్ బెండ్ ఎపిసెంటర్' వేదికగా వేడుకలు జరగనున్నాయి. ఇందులో భాగంగా నేటి యువతను భావి నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో "యూత్ ఇన్నోవేషన్ & లీడర్‌షిప్ ఫెస్టివల్"ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు.

యువతలో సృజనాత్మకతను పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడం, బలమైన నెట్‌వర్కింగ్ నిర్మించడం ఈ ఫెస్టివల్ ముఖ్య ఉద్దేశ్యం. ఈ చారిత్రాత్మక వేడుకలో భాగస్వాములై స్ఫూర్తి పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలతో పాటు రిజిస్ట్రేషన్ కోసం tca50.org వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

# ప్రజాసేవే పరమావధి..
# ప్రధానిగా మోదీకి పన్నెండేళ్లు



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. ఎన్నికైన ప్రధానిగా భారత్‌లో సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా ఆయన నిలిచారు. ఈ సందర్భంగా తన 12 ఏళ్ల పాలనపై మోదీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. 'ప్రజా సేవ అనేది సుపరిపాలనకు అతి పెద్ద పరీక్ష. వినయం, అంకితభావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పనిచేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందగలడు' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అనేకమంది ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు.

**మోదీ రికార్డు..**

ఎన్నికైన ప్రధానిగా వరుసగా అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును మోదీ తన ఖాతాలో వేసుకున్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను అధిగమించి ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. మోదీ 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి పదవిలో (వరుసగా మూడోసారి) కొనసాగుతున్నారు. బుధవారంతో ఆయన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. ఎన్నికైన ప్రధానమంత్రిగా నెహ్రూ 1952 మే 13 నుంచి 1964 మే 27 వరకు వరుసగా 4,398 రోజులు పని చేశారు. ఎన్నికైన తర్వాత వరుసగా అత్యధిక కాలం భారత ప్రధానిగా కొనసాగిన వారి జాబితాలో ఇందిరాగాంధీ మూడో స్థానంలో ఉన్నారు. ఆమె 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు వరుసగా 4,077 రోజులు పదవిలో ఉన్నారు.

## టీఎంసీ రెబల్ గ్రూప్‌లోకి మరో ఇద్దరు ఎంపీలు





కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో తలెత్తిన సంక్షోభం మరింత ముదురుతోంది. కకోలి ఘోష్ దస్తిదార్ సారథ్యంలోని తిరుగుబాటు ఎంపీల గ్రూపులో జాదవ్‌పూర్ లోక్‌సభ ఎంపీ సాయోని ఘోష్, కోల్‌కతా దక్షిణ్ ఎంపీ మాలా రాయ్‌లు కూడా చేరనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే కకోలి ఘోష్‌తో సాయోని ఘోష్ సంప్రదింపులు జరిపారని, చీలికవర్గానికి తన మద్దతు ప్రకటించడంతో పాటు ఆ వర్గానికి మద్దతిస్తున్నట్టు డాక్యుమెంట్లపై సంతకాలు చేశారని సమాచారం.

**సాయోని ఘోష్ అసంతృప్తి**

పార్టీ అధినాయకత్వంపై సాయోని ఘోష్ కొద్ది కాలంగా అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. ఎన్నికల ప్రచార సమయంలో తనపై దాడి జరిగినప్పుడు పార్టీ నాయకత్వం నుంచి తనకు ఎలాంటి సపోర్ట్ రాలేదని, నాయకులు కూడా పట్టించుకోలేదని, దాంతో తాను ఒంటరినయ్యాననే అభిప్రాయం కలిగిందని ఆమె చెబుతున్నారు. ప్రచారం మధ్యలో ముగించుకుని వెనక్కి రావాలని నాయకత్వం ఆదేశించడం కూడా ఆమె అసంతృప్తికి ఒక కారణంగా తెలుస్తోంది.

**మాలారాయ్ సైతం..**

కోల్‌కతా దక్షిణ్ ఎంపీ మాలారాయ్ టీఎంసీ సీనియర్ నేత మాత్రమే కాకుండా, సిటీలో కీలక నేతగా గుర్తింపు పొందారు. పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా కూడా ఇటీవల ఆమె నియమితులయ్యారు. అయితే తాజాగా ఆమె ఎన్డీయే కూటమికి సహకరించే రెబల్ గ్రూప్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. కాగా, ప్రస్తుతం మాలారాయ్, సాయోని ఘోష్ ఢిల్లీకి బయలుదేరినందున రెబల్ క్యాంప్‌లో చేరే అవకాశం ఉందని, వీరిద్దరితో కలిసి టీఎంసీ రెబల్ గ్రూపులో లోక్‌సభ ఎంపీల సంఖ్య 22కు చేరుతుందని చెబుతున్నారు.

## ఖాతా నెంబర్ చెబితే డబ్బులేస్తాం.. దొంగలకు రైతుల ఆఫర్




ఫరీద్ కోట్: పంజాబ్‌లోని ఫరీద్ కోట్ జిల్లా పఖి కలాన్ గ్రామ రైతులు పోస్ట్ చేసిన ఓ వినూత్న వీడియో వైరల్ గా మారింది. ఇందులో గుర్తుతెలియని దొంగలకు రైతులు ఓ విజ్ఞప్తి చేశారు. వరి సీజను మొదలైంది. దయచేసి, నీటి మోటార్ల జోలికి రాకండి. మీరు బ్యాంకు ఖాతా తెరిచి, ఆ వివరాలు మాకు పంపండి. మా పైర్ల రక్షణ నిధిగా పోగుచేసిన మొత్తం నుంచి మీ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తాం.. అంటూ రైతులు ఆ వీడియోలో కోరారు. ఈ రైతుల పొలాల నుంచి రెండు నెలల కిందట 15 నీటి మోటార్లు అపహరణకు గురయ్యాయి. ఆ తర్వాత పొలాల్లో ఉంచిన 25 ద్విచక్ర వాహనాలు ఒకేరోజు రాత్రి దొంగలపాలయ్యాయి. పోలీసులకు ఫిర్యాదు చేసినా.. పరిస్థితిలో మార్పు లేకపోవడంతో తమకు మరో మార్గం తోచలేదని రైతులు అంటున్నారు. అందుకే నేరుగా దొంగలనే వేడుకుంటున్నామన్నారు.



## ప్రధాని మోదీకి రాష్ట్రపతి అభినందనలు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కొనియాడారు. ఆయన పాలనలో దేశం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలు అట్టడుగు స్థాయి ప్రజలకు కూడా అభివృద్ధి ప్రయోజనాలు సమానంగా అందించేలా చేశాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పీఎం-జన్మన్, దర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (ఆదివాసీల కోసం ఏర్పాటుచేసిన పథకాలు) లకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు. మోదీ స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారతదేశపు బలమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలపై ఆశను.. నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి కొనియాడారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని దేశాన్ని మరింత ముందుకుతీసుకువెళ్తారని విశ్వాసం వ్యక్తంచేశారు.

## నేడు ఏఐసీసీ అత్యవసర సమావేశం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన గురువారం ఏఐసీసీ అత్యవసరంగా సమావేశమవుతోంది. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఉదయం 11.30 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ అత్యవసర సమావేశం ప్రధాన ఎజెండా ఏమిటనేది పార్టీ అధిష్ఠానం ఆ నోటీసులో పేర్కొనలేదు. అయితే మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ్య నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తోసిపుచ్చిన అంశం ప్రధానంగా ఈ సమావేశంలో చర్చకు రానుందని, దీనికి సంబంధించి భవిష్యత్ కార్యచరణపై సమావేశంలో చర్చించనున్నారని తెలుస్తోంది.

మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడంతో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు బుధవారంనాడు కలిసి ఫిర్యాదు చేసింది. తక్షణం చర్యలు తీసుకోవాలని కోరింది. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యని ఆరోపించింది. దీనిపై న్యాయపోరాటానికి కూడా కాంగ్రెస్ సిద్ధమవుతోంది. మరోవైపు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో రాజ్యసభ ఎన్నికల్లో మూడో అభ్యర్థిగా నిలబెట్టిన మహేశ్ కావత్ విజయంపై బీజేపీ ధీమాగా ఉంది.

## అయోధ్య రామమందిరానికి రూ.500 కోట్లకు పైగా విరాళాలు



అయోధ్య: అయోధ్య రామమందిరాన్ని సందర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుండటంతో విరాళాలు కూడా భారీగా అందుతున్నాయి. ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగినప్పటి నుంచి సుమారు 15 కోట్లకు పైగా ప్రజలు ఆలయాన్ని సందర్శించినట్లు ట్రస్ట్ వెల్లడించింది. ఫలితంగా రూ.500 కోట్లకు పైగా విరాళాలు అందాయని వివరించింది. వీటిని పారదర్శకంగా సురక్షితంగా భద్రపరుస్తున్నట్లు తెలిపింది. గణాంకాల ప్రకారం ఒక్కో భక్తుడి నుంచి సగటున రూ.33 కంటే ఎక్కువ విరాళం లభిస్తోందని ట్రస్టు వివరించింది. ప్రస్తుతం రోజుకు సగటున రూ.8 నుంచి రూ. 10 లక్షల వరకు విరాళాలు అందుతున్నాయంది. విరాళాల లెక్కింపును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)కు అప్పగించారు.

**విరాళాల దుర్వినియోగంపై విచారణ జరపాలి**

రామమందిర విరాళాల నిధులను దుర్వినియోగం చేస్తున్నారన్న ప్రతిపక్షాల ఆరోపణలపై ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలచే నిష్పక్షపాత విచారణ జరిపించాలని బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ రజనీష్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన లేఖ రాశారు. ప్రజల్లో మందిరంపై ఉన్న నమ్మకాన్ని బలపరిచేందుకు గానూ ఈ విచారణ జరిపించాల్సిందిగా కోరారు. ఒకవేళ అవకతవకలు నిజమైతే నిందితులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. నిధులు దుర్వినియోగం అవుతున్నాయంటూ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించిన నేపథ్యంలో రామాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్రమిశ్ర మంగళవారం అయోధ్య వచ్చారు. నాలుగు గంటలపాటు ట్రస్ట్ సభ్యులతో ఆంతరంగికంగా సమావేశమయ్యారు.

చైతన్యరథం

# ప్రధాని మోదీకి ఇటలీ ప్రధాని అభినందనలు



భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇరుదేశాల మధ్య బలపడుతోన్న సంబంధాలను ప్రస్తావిస్తూ ఆమె ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన మోదీకి నా అభినందనలు. ఇటీవల ఇటలీలో మళ్ళీ మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. ఇరుదేశాల ప్రజల కోసం కొత్త అవకాశాలను సృష్టించే దిశగా ఒక ప్రత్యేకమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సంయుక్తంగా ప్రారంభించడం కూడా మంచి విషయం.. అని మెలోనీ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు కలిసి ఉన్న ఫొటోను ఆమె పంచుకున్నారు.

మెలోనీతో పాటు పలువురు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ పెట్టిన పోస్ట్‌లో భారత్‌లో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన ప్రధాని మోదీకి అభినందనలు.. ఈ ఘనత ఆయన దశాబ్దాల ప్రజాసేవకు, నాయకత్వానికి ఒక శక్తిమంతమైన నిదర్శనం.. అని పేర్కొన్నారు.

మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలిపారు. చారిత్రక మైలురాయికి చేరుకున్న ప్రధాని మోదీకి అభినందనలు. భారతదేశ అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ వేదికపై దాని స్థానాన్ని పెంపొందించడంలో ఆయన ఎంతో కృషి చేశారు. భారత్‌తో ఉన్న సన్నిహిత, సుదీర్ఘ స్నేహాన్ని మలేషియా గౌరవిస్తోంది. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు మన ప్రజలకు అవకాశాలను విస్తరించడంలో సహకారాన్ని కొనసాగించేందుకు నేను ఎదురుచూస్తున్నా. మోదీ ఇలాంటి మరెన్నో ఘనతలు సాధించాలని.. భారత ప్రజలు శాంతి, శ్రేయస్సులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

# కాంగోలో ఎబోలా అలజడి




ఆఫ్రికా దేశం డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ ది కాంగోలో ఎబోలా అలజడి సృష్టిస్తోంది. కేసులు, మరణాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ పోతోంది. ఎబోలా కేసుల సంఖ్య 550కి చేరింది. వీరిలో 101 మంది ప్రాణాలు కోల్పోయారు. వైద్యాధికారులు విడుదల చేసిన వివరాల మేరకు.. ఆదివారం ఇటూరి, నార్త్ కివు ప్రాంతాల్లో కొత్తగా 35 ఎబోలా కేసులు నమోదు అయ్యాయి. 10 మంది ప్రాణాలు కోల్పోయారు. 7 మంది ఎబోలా నుంచి కోలుకున్నారు. 309 మంది ఐసోలేషన్ లేదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, కాంగోతో పాటు ఉగాండా దేశంలో 'బుండిబుగ్యో' ఎబోలా వైరస్ రకం తీవ్రంగా వ్యాప్తి చెందుతోంది. కాంగో సరిహద్దుల నుంచి వచ్చిన వారి ద్వారా ఉగాండాలో వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఇప్పటి వరకు ఉగాండాలో 19 కేసులు నిర్ధారణ అయ్యాయి. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. బుండిబుగ్యో ఎబోలా రకానికి లైసెన్స్ పొందిన వ్యాక్సిన్ అందుబాటులో లేదు. సరైన మందులు లేకపోవటం వల్లే మరణాల సంఖ్య పెరుగుతోంది. ఎబోలా సోకిన వారికి ప్రస్తుతం ఐవీ ఫ్లూయిడ్స్, జ్వరం టాబ్లెట్స్ ద్వారా చికిత్స అందిస్తున్నారు.

**త్వరలో అందుబాటులోకి రష్యా వ్యాక్సిన్..**

'బుండిబుగ్యో'ను కట్టడి చేసేందుకు కొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు ఇప్పటికే రష్యా ప్రకటించింది. కాంగోలో వ్యాపిస్తున్న 'బుండిబుగ్యో' రకం వైరస్ నుంచి ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పించగలదని రష్యా తెలిపింది. 'బుండిబుగ్యో'ను నిరోధించేందుకు ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్ అందుబాటులో లేదు. ఈ సమయంలో రష్యా అభివృద్ధి చేసిన వ్యాక్సిన్ ఎంతో కీలకంగా మారనుంది.

# కెనడాలో భారత సంతతి పోలీసు హత్య




కెనడాలో భారత సంతతి పోలీసు ఒకరు విధి నిర్వహణలో ఉండగా హత్యకు గురయ్యాడు. భారత సంతతి వ్యక్తి అయిన తరుణ్ బాలి కెనడాలోని అంటారియో ప్రొవిన్షియల్ పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న 18 ఏళ్ల యువకుడిని మంగళవారం వైద్య పరీక్షల కోసం తరలిస్తుండగా అతడు కస్టడీ నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. అతడిని పట్టుకునేందుకు ఇతర పోలీసులు, తరుణ్ వెంబడించారు. పారిపోయే క్రమంలో నిందితుడు వాహనంతో తరుణ్‌ను బలంగా ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. తరుణ్ బాలి దక్షిణ అంటారియోలోని డఫెరిన్ డిటాచ్మెంట్‌లో రెండేళ్లుగా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారని అధికారులు వెల్లడించారు. దేశ ప్రజల భద్రత కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన తరుణ్ సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరని అన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# మరోసారి భగ్గుమన్న పశ్చిమాసియా





పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారింది. హర్మూజ్ సమీపంలో అపాచీ హెలికాప్టర్ కూలిపోయిన ఘటనకు సంబంధించి ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులకు దిగింది. దీనికి ఇరాన్ కూడా దీటుగా ప్రతిస్పందించింది. గల్ఫ్ ప్రాంతాల్లో అగ్రరాజ్య స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు చేసింది. అమెరికా దాడులను దురాక్రమణ చర్యగా ఇరాన్ సైన్యం.. ఐఆర్‌జీసీ అభివర్ణించింది. బహ్రెయిన్ లోని అమెరికా నావికా ఫ్లీట్‌తో పాటు, జోర్డాన్‌లోని ఆ దేశానికి చెందిన అల్ అజ్రాక్ వైమానిక స్థావరం లక్ష్యంగా దాడులు చేసినట్లు తెలిపింది. కువైట్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సహా ఉత్తర ఇరాక్ లో పలు పేలుళ్లు జరిగాయి. తమ భూభాగంపై దాడులు ఇలానే కొనసాగితే.. తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. దీనికి ముందు దక్షిణ ఇరాన్ లోని జాస్క్, సిరిక్, ఖేష్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా యూఎస్ దళాలు దాడులు చేశాయి. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు ఇరాన్‌పై ఆత్మరక్షణ దాడులు ప్రారంభించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడులను ట్రంప్ సమర్థించుకున్నారు. ఓ మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్ కు గట్టి సందేశం ఇచ్చేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 'ప్రతిస్పందనలు చాలా ముఖ్యం అని నేను భావిస్తున్నా. వారు మా హెలికాప్టర్‌ను కూల్చివేశారు. వారు చేసిన దానికి ఇది మా ప్రతిస్పందన. ఇది చాలా బలంగా.. అత్యంత శక్తిమంతంగా ఉండాలని అనుకుంటున్నా' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**అమెరికా ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ కూల్చేశాం..**

వైమానిక ఘర్షణ నేపథ్యంలో.. బుషెహర్ ప్రావిన్స్‌పై ఒక అమెరికా ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ కూల్చివేసినట్లు ఐఆర్జీసీ ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ వీడియోను కూడా విడుదల చేసింది. అయితే, ఈ ప్రకటనను అమెరికా ఇంకా ధ్రువీకరించలేదు..

దాడుల నేపథ్యంలో అమెరికాకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీగట్టి హెచ్చరికలు చేశారు. యూఎస్ తమ సహనాన్ని పరీక్షిస్తోందన్నారు. దాడులు, బెదిరింపులకు తమ సాయుధ దళాలు కచ్చితంగా స్పందిస్తాయన్నారు. క్షేమంగా ఉండాలనుకుంటే. వెంటనే ఈ ప్రాంతాన్ని వీడాలని యూఎస్ బలగాలను హెచ్చరించారు.

# పీవోకేలో కూలిన పాక్ హెలికాప్టర్

**21 మంది సైనికులు మృతి**

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో పాక్ సైన్యానికి చెందిన ఓ హెలికాప్టర్ (ఎం-17) కుప్పకూలింది. ఈ ఘటనలో సైనికులందరూ ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి మిలిటరీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఘటన సమయంలో అందులో ఎంత మంది ఉన్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. సుమారు 21 మంది పాక్ సైనికులు చనిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. పీవోకేలోని ముజఫరాబాద్ లో స్థానిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అక్కడ పాక్ ఆర్మీ అదనపు బలగాలను మోహరిస్తోంది. ఇందులో భాగంగా పాక్ సైనికులతో ఉన్న హెలికాప్టర్ ముజఫరాబాద్ నుంచి బయలుదేరి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ సిబ్బంది బాధితులను సమీప ఆసుపత్రులకు తరలించారు. అయితే, వీరిలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని పాక్ ఆర్మీ ప్రకటించింది.

పీవోకేలో ఇటీవల జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ)పై నిషేధం విధించడంపై స్థానికంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నిరసన చేస్తున్న పౌరులపై సైన్యం జరిపిన కాల్పుల్లో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు పాక్ ప్రభుత్వం వెల్లడించింది. అయితే, వాస్తవంగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.



# అఫ్గాన్‌లో నివాస ప్రాంతాలపై పాక్ వైమానిక దాడులు

**11 మంది చిన్నారులు మృతి**




అఫ్గానిస్థాన్- పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. మంగళవారం అర్ధరాత్రి వేళ.. అఫ్గాన్ సరిహద్దుల్లోని నివాస ప్రాంతాలపై పాక్ బాంబులతో విరుచుకుపడింది. ఈ ఘటనలో 11 మంది చిన్నారులు నిద్రలోనే కన్నుమూశారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక ఖోస్ట్, కునార్, పక్తికా ప్రావిన్స్‌లోని పౌర నివాసాలే లక్ష్యంగా ఈ దాడులు జరిగినట్లు అఫ్గాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. సెర్బా జిల్లాలోని ఓ ఇంటిపై జరిగిన దాడిలోనే 9 మంది చనిపోయారని, మరో 10 మంది గాయపడ్డారని ఖోస్ట్ ప్రావిన్స్‌కు చెందిన అధికారి తెలిపారు. పక్తికా ప్రావిన్స్‌లోని బర్మల్ జిల్లాలో జరిగిన మరో దాడిలో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా చిన్నారులేనని స్థానికులు తెలిపారు. బాధితులు నిద్రిస్తున్న సమయంలో ఈ దాడులు జరగడంతో.. వారు తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ దాడి ఘటనలో మొత్తం 11 మంది చిన్నారులతో సహా ఓ మహిళ, ఓ వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. మరో 14 మంది గాయపడగా.. వారిలో అనేకమంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. మృతి చెందిన చిన్నారుల ఫొటోలను జబీహుల్లా ఎక్స్‌లో పంచుకున్నారు. కాగా.. ఈ దాడుల విషయంపై పాక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

పాకిస్థాన్‌లో అఫ్గాన్ సరిహద్దుల్లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఓ సెక్యూరిటీ పోస్టుపై ఇటీవల దాడి జరిగింది. తాలిబన్ మిలిటెంట్లు ఈ దాడి చేసినట్లు పాక్ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు గాయపడ్డారని పాక్ అంతర్గత వ్యవహారాల శాఖ తెలిపింది. ఈ ఘటనకు ప్రతీకారంగా అఫ్గాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడినట్లు భావిస్తున్నారు.

చైతన్యరథం

# రోహిత్ ఇన్.. హార్దిక్ అవుట్!

## - అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్

అఫ్గానిస్థాన్‌తో త్వరతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అందుబాటులోకి రాగా, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. ఈ సిరీస్‌కు స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ దూరం కావడంతో అభిమానులంతా నిరుత్సాహానికి గురయ్యారు. అలానే రోహిత్ శర్మ కూడా సిరీస్ నుంచి దూరం కావచ్చనే వార్తలు రావటంతో అభిమానులు మరింత డీలాపడ్డారు. అయితే వారికి బీసీసీఐ శుభవార్త చెప్పింది. అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌కు రోహిత్ శర్మ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో గాయాలతో ఇబ్బంది పడిన రోహిత్..తాజాగా ఫిట్‌నెస్ పరీక్ష నెగ్గాడు. ఈ విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది. 'రోహిత్ శర్మ అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్ ఆడేందుకు రెడీ అయ్యాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకొని ఫిట్‌నెస్ టెస్ట్ పాసయ్యాడు. త్వరలోనే జట్టుతో కలిసి తొలి వన్డే నుంచే జట్టుకు అందుబాటులో ఉంటాడని బీసీసీఐ కు చెందిన ఒక అధికారి మీడియాకు తెలిపారు.

### హార్దిక్ దూరం

విరాట్ కోహ్లి బాటలోనే స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య కూడా సిరీస్ నుంచి వైదొలిగినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించిన రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య గాయాలతో ఇబ్బంది పడ్డారు. రోహిత్ తొడ కండరాల నొప్పితో బాధపడుతుండగా... హార్దిక్ వెన్ను నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఈ గాయాలతో ఈ ఇద్దరూ ముంబై తరపున కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత కోలుకొని ఈ ఇద్దరూ బరిలోకి



దిగినా.. వారు ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి అవసరం ఉందని సెలెక్టర్లు స్పష్టం చేశారు. దీంతో బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరి రిహాబిలిటేషన్ తీసుకుని ఫిట్‌నెస్ టెస్ట్‌లో పాల్గొన్నారు.

ఈ టెస్ట్‌లో అంతా ఓకే అనుకున్నాక.. ఇప్పుడు హార్దిక్ తొడ కండరాల గాయంతో మూడు వారాలు ఆటకు దూరంగా ఉంటాడని బీసీసీఐ తెలిపింది. మరి అతడి స్థానంలో ఎవరిని రిప్లేస్ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. విరాట్ కోహ్లి ప్లేస్లో యశస్వి జైస్వాల్‌కు బీసీసీఐ అవకాశం ఇచ్చింది. వన్డే ప్రపంచ కప్ 2027 టోర్నీ కోసం సన్నద్ధతలో భాగంగా భారత్ కేవలం తొమ్మిది మ్యాచులు మాత్రమే ఆడనుంది.

### అఫ్గాన్‌తో వన్డే సిరీస్..

జూన్ 13న ధర్మశాల వేదికగా తొలి వన్డే, జూన్ 17న లక్నో వేదికగా రెండో వన్డే, జూన్ 20న చెన్నై వేదికగా మూడో వన్డే.

# ఆ జోడీ కుదిరితే ఒలింపిక్స్‌లో స్వర్ణం మనదే!




ఇంటర్నెట్ డెస్క్: దాదాపు వందేళ్ల అనంతరం ఒలింపిక్స్లో క్రికెట్ను చూడబోతున్నాం. లాస్ ఏంజెలెస్ వేదికగా 2028లో ఒలింపిక్స్ జరగబోతున్నాయి. టీమిండియా స్వర్ణ పతకం నెగ్గాలనేదే అభిమానుల ఆకాంక్ష టీ20 ఫార్మాట్లో ఈ మ్యాచులు జరుగుతాయి. విరాట్ కోహ్లితో కలిసి యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఓపెనర్ గా పంపించాలని మాజీ క్రికెటర్ శ్రీశాంత్ సూచించాడు. అయితే, విరాట్ కోహ్లి టీ20లకు వీడ్కోలు చెప్పిన సంగతి తెలిసిందే. కానీ, ఒలింపిక్స్ లో ఆడాలని ఉందని గతంలో విరాట్ తన మనసులోని మాట వెల్లడించాడు. ఇప్పుడు వైభవ్ దూకుడుకు విరాట్ సీనియారిటీ జత కలిస్తే బాగుంటుందనేది శ్రీశాంత్ అభిప్రాయం. వైభవ్ సూర్యవంశీ ఆటను చూస్తుంటే ముచ్చటేస్తోంది. అద్భుతంగా ఆడేస్తున్నాడు. రాబోయే ఒలింపిక్స్‌లో మనం స్వర్ణ పతకం కొట్టాలంటే ఉత్తమ జట్టునే పంపించాలి.

విరాట్ కోహ్లిని జట్టులో ఆడాలని విజ్ఞప్తి చేస్తున్నా. అప్పుడు వైభవ్ సూర్యవంశీతో కలిసి విరాట్ ఓపెనింగ్ చేయొచ్చు. సీనియర్, జూనియర్ తో జట్టు సమతూకంగా ఉంటుంది. ఈ జోడీని చూసేందుకూ బాగుంటుంది. ముందుగా టీ20 జట్టులో ఆడాలని విరాట్ కోహ్లిని సెలక్టర్లు కోరాలి. అతడి ఫిట్‌నెస్ చూస్తే వయసు సమస్యే కాదు. నేను చెప్పే మాటలు వివాదానికి దారితీసినా ఫర్వాలేదు. ఎలాగైనా సరే విరాట్‌ను ఒప్పించి, ఒలింపిక్స్‌లో ఆడేలా చూడాలని శ్రీశాంత్ తెలిపాడు.

# ఆదాయం అందుకుంటూనే విమర్శలా?



ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్), భారత క్రికెట్‌పై వస్తున్న విమర్శలపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఘాటుగా స్పందించాడు. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ప్రాతినిధ్యం వహించిన ఇంగ్లండ్ ప్లేయర్ జోఫ్రా ఆర్చర్.. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టుకు దూరమయ్యాడు. దీంతో ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ల నుంచి విమర్శలు ఎదురయ్యాయి. జాకబ్ బెథెల్ విషయంలో కూడా ఫ్రాంచైజీ క్రికెట్, అంతర్జాతీయ క్రికెట్ మధ్య జరిగిన చర్చలు వివాదాలకు దారితీశాయి.

ఈ పరిణామాల నేపథ్యంలో విమర్శలకు గవాస్కర్ గట్టిగా బదులిచ్చాడు. ఐపీఎల్‌ను, భారత క్రికెట్‌ను విమర్శించే వారే ఆదాయం కోసం తిరిగి బీసీసీఐని ఆశ్రయిస్తారని మండిపడ్డాడు. భారత క్రికెట్, బీసీసీఐపై విమర్శలు చేయడం కొందరికి అలవాటుగా మారింది. కానీ ఆదాయం కోసం వారు తిరిగి బీసీసీఐనే ఆశ్రయిస్తారు. ఎందుకంటే భారత క్రికెట్, భారత అభిమానులే వారి ఖజానాలను నింపుతున్నారు. ఐపీఎల్‌లో పాల్గొనే విదేశీ ఆటగాళ్ల ఫీజులో 10 శాతం వాటా ఆయా దేశాల క్రికెట్ బోర్డులకు లభిస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఐపీఎల్ కారణంగా తమ ప్లేయర్లు అంతర్జాతీయ క్రికెట్‌కు అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదు చేయడం అలవాటుగా మారింది. కానీ అదే ఐపీఎల్ ద్వారా ఆ దేశ బోర్డులకు అందుతున్న డబ్బు గురించి మాత్రం ఎవ్వరూ ఒక్క మాట కూడా మాట్లాడరని గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

ఐపీఎల్ ద్వారా ప్రతి ఏడాది విదేశీ బోర్డులకు లక్షల పౌండ్ల ఆదాయం వస్తోంది. మరి 'ది హండ్రెడ్' టోర్నీ విదేశీ ప్లేయర్ల బోర్డులకు వాటా ఇస్తుందా? బిగ్‌బాష్ లీగ్ లేదా ఇతర టీ20 లీగ్‌లు ఇస్తున్నాయా? లేదు కదా.. ఫారిన్ ప్లేయర్ల బోర్డులకు ఆదాయం కల్పించేది ఐపీఎల్ మాత్రమే. ఇకనైనా బీసీసీఐ, భారత క్రికెట్‌పై విమర్శలు ఆపాలి. వాస్తవాలను గుర్తించే సమయం వచ్చింది. భారత క్రికెట్‌ను ఎంత కిందకు లాగాలని ప్రయత్నించినా అది సాధ్యం కాదని గవాస్కర్ ఘాటుగా బదులిచ్చాడు.

# వన్డే జట్టులో మా పాత్ర ఏమిటి?

## నేరుగా బీసీసీఐతో కోహ్లి, రోహిత్ చర్చలు!






*వన్డే జట్టులో తమ స్థానం ఏమిటనే విషయంలో సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ నేరుగా బీసీసీఐతోనే సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.*

*గత కొంతకాలంగా టీమిండియా జట్టులోని సీనియర్లకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ లకు మధ్య కోల్డ్ వార్ నడుస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలను నిజం అనిపించేలా.. స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు టెస్టు, టీ20 ఫార్మాట్లకు రిటైర్‌మెంట్ ప్రకటించారు. వారిద్దరి రిటైర్‌మెంట్ కు గౌతమ్ గంభీర్ కారణం అనే టాక్ ఉంది. అలా టెస్టుల్లో, టీ 20ల్లో భారత జట్టుపై పట్టు సాధించిన గంభీస్ వన్డేల్లో మాత్రం సక్సెస్ కాలేపోయాడు. తాజాగా సీనియర్ ప్లేయర్లు అతడిని పక్కన బెట్టి నేరుగా బీసీసీఐని సంప్రదించినట్లు తెలుస్తోంది.*

*వన్డే ప్రపంచకప్-2027 ఆడటమే లక్ష్యంగా రోహిత్, కోహ్లీ ముందుకు సాగుతున్నారు. అయితే, హెడ్‌కోచ్ గౌతం గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాత్రం వీరి పట్ల సుముఖంగా లేనట్లు సమాచారం. వరల్డ్ కప్ ఆడే విషయంలో రో-కోలకు తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని అగార్కర్ ఇప్పటికే బహిరంగంగా ప్రకటించాడు. ఇందుకు కోహ్లీ కూడా ఇటీవలే గట్టి కౌంటర్ ఇచ్చాడు. తనను తాను నిరూపించుకోవాలని పదే పదే ఒత్తిడి చేస్తే.. అందుకు తాను తలవంచనని చెప్పేశాడు.*

*ఈ క్రమంలో బీసీసీఐ వర్గాలు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. సంచలన విషయాలు వెల్లడించాయి. సీనియర్ ఆటగాళ్లు గంభీర్, అగార్కర్‌లను కాదని బీసీసీఐ ఉన్నతాధికారులతో నేరుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నాయి. జట్టుకు చాలా ఏళ్లుగా సేవలు అందిస్తున్న సీనియర్లు రానున్న కాలంలో జట్టులో తమ పాత్ర ఏమిటన్న అంశం గురించి గంభీర్‌తో కాకుండా నేరుగా బీసీసీఐ ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారు. తమ భవితవ్యంపై స్పష్టతనివ్వాలని కోరుతున్నారని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.*

# ఇంగ్లండ్ కౌంటీల్లో మానవ్ సుతార్



అడుగుపెట్టిన తొలి మ్యాచ్‌లోనే అదరగొట్టే ప్రదర్శన ఇచ్చాడు యువ స్పిన్నర్ మానవ్ సుతార్, అఫ్గాన్‌పై ఒకే ఇన్నింగ్స్ లో ఆరు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. బ్యాటింగ్ లోనూ మెరుగైన ఆటతీరే ప్రదర్శించాడు. సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను గుర్తు చేశాడంటూ అభిమానులు సంతోషపడ్డారు. ఈ క్రమంలో మానవ్ అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. ఎర్రబంతి క్రికెట్లో మెరుగైన ఆటతీరు కోసం ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. కౌంటీ చాంపియన్ షిప్ తర్వాత రెండు రౌండ్లలో అతడు ఆడతాడని వార్విక్‌షైర్ మేనేజ్ మెంట్ ప్రకటించింది. మా బౌలింగ్ యూనిట్‌కు సుతార్ వైవిధ్యం తీసుకొస్తాడు. కౌంటీ ఛాంపియన్షిప్ విజేతగా నిలిచేందుకు ప్రయత్నిస్తాం. అతడితో మేం ఒప్పందం చేసుకోవడం సంతోషంగా ఉందని వార్విక్‌షైర్ వెల్లడించింది. మెరుగైన ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తానని మానవ్ సుతార్ తెలిపాడు.తొలి టెస్టు మ్యాచ్లోనే ఏడు వికెట్లు తీసిన మానవ్ సుతార్.. 29 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 129 వికెట్లు పడగొట్టాడు. అతడి బెస్ట్ బౌలింగ్ గణాంకాలు 11/62. ఇక లోయర్ ఆర్డర్లో బ్యాటింగ్కు వచ్చే అతడు 950కి పైగా పరుగులు చేశాడు.

చైతన్య రథం
# సినిమా
గురువారం 11 జూన్ 2026 X




## నటసింహం గర్జన.. ఎన్‌బీకె 111 గ్లింప్స్ అదిరింది

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, మాస్ యాక్షన్ స్పెషలిస్ట్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ఎన్‌బీకె 111 (వర్కింగ్ టైటిల్). 'వీరసింహారెడ్డి' లాంటి మాస్ హిట్ తరువాత ఈ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఎప్పుడూ లేనంత బజ్‌తో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. పవర్‌ఫుల్ యాక్షన్, భారీ స్థాయి మేకింగ్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను విడుదల చేశారు. నో మోర్ వింటేజ్.. ఓన్లీ న్యూ ఏజ్.. అనే ట్యాగ్‌లైన్‌తో బాలకృష్ణను సరికొత్త అవతారంలో చూపించిన ఈ గ్లింప్స్ అదిరిపోయింది. ఆద్యంతం యాక్షన్‌తో సాగిన ఈ గ్లింప్స్‌కు తమన్ అందించిన నేపథ్య సంగీతం మరో హైలైట్. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ సినిమాను హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్నట్లుగా ఈ గ్లింప్స్ చూస్తే అర్థమౌతోంది. బాలకృష్ణను దర్శకుడు ఈసారి మరింత పవర్‌ఫుల్‌గా, కొత్త లుక్‌లో చూపించారు.

## దిగ్భ్రాంతిలో కోలీవుడ్
## భారతీరాజా పార్థివ దేహానికి సీఎం విజయ్ నివాళి




లెజెండరీ డైరెక్టర్ భారతీరాజా మరణవార్తతో కోలీవుడ్ (తమిళ) ఇండస్ట్రీ తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. అభిమానుల సందర్శనార్థం భారతీరాజా పార్థివదేహాన్ని చెన్నైలోని ఆయన నివాసంలో ఉంచారు. ఆయనను కడసారి చూసుకునేందుకు సినీ ప్రముఖులు తరలివచ్చారు. నటుడు, తమిళనాడు సీఎం విజయ్.. భారతీరాజా పార్థివదేహానికి నివాళులు అర్పిస్తూ.. భౌతికకాయంపై తలవాల్చి భావోద్వేగానికి లోనయ్యారు. సీఎం విజయ్‌తో పాటు, మాజీ సీఎం స్టాలిన్, రజినీకాంత్, కమల్ హాసన్, ఇళయరాజా, హీరో సూర్య, భాగ్యరాజా, వైరముత్తు, మన్సూర్ అలీ ఖాన్, కీర్తి సురేష్ వంటి వారంతా భారతీరాజా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఇరు ముఖ్యమంత్రులు భారతీరాజా మృతిపట్ల విచారం వ్యక్తం చేసి, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్, రాజమౌళి, అల్లు అర్జున్ వంటి స్టార్స్ అందరూ సోషల్ మీడియా వేదికగా భారతీరాజా మృతిపై స్పందించారు. ఇంకా ఆయనతో అనుబంధం ఉన్న వారంతా నివాళులు అర్పిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

### రాధిక భావోద్వేగం

మరో వైపు తన గురువు అయిన భారతీరాజా మృతితో నటి రాధిక తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఇటీవల ఆమె నటించిన చిత్రం 'తాయ్ కెళవి' ఘన విజయం సాధించింది.

భారతీరాజా అనారోగ్యంతో హాస్పిటల్‌లో ఉన్నపుడు ఆయనను కలిశారు రాధిక. తన తాజా సినిమా 'తాయ్ కెళవి' ఆ సినిమాకు కచ్చితంగా నేషనల్ అవార్డు వస్తుందని చెప్పారంటూ ఆ విషయాన్ని తలచుకుని రాధిక కన్నీరుమున్నీరయ్యారు. భారతీరాజాకు గౌరవ సూచకంగా తమిళనాడు టెలివిజన్ డిజిటల్ అండ్ ఓటీటీ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్.. షూటింగ్‌లను 12 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

# దర్శక దిగ్గజం భారతీరాజా కన్నుమూత



భారత చలనచిత్ర దర్శక దిగ్గజం భారతీరాజా కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని తన నివాసంలోనే చికిత్స తీసుకుంటున్నారు. 84 ఏళ్ల వయసులో బుధవారం తుదిశ్వాస విడిచారు. భారతీరాజా మృతిపై సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేశారు. తమిళంలో 1977లో విడుదలైన '16 వయతినిలే' సినిమాతో దర్శకుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. దర్శకుడు, నటుడు, నిర్మాతగా భారతీరాజా తనకంటూ ఓ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

భారతీరాజా తీసే ప్రతి సినిమా కొత్తగా, భిన్నంగా ఉండేది. అటు కమర్షియల్ సక్సెస్‌తో పాటు విమర్శకుల ప్రశంసలు సైతం అందుకునేవి. భారతీరాజా రాసుకునే కథ, పాత్రలు నిజ జీవితాన్ని దగ్గరగా ఉంటాయి. అలానే భారతీరాజా సినిమాల్లో మరో గొప్పతనం సంగీతం. ఆయన సినిమాల్లో క్లాసిక్ సాంగ్స్ ఉంటాయి. ఆ పాటలు ఎప్పటికీ అలరిస్తూనే ఉంటాయి. 'సాగర సంగమమే.. ప్రణయ సాగర సంగమమే..', 'మాటే మంత్రము, మనసే బంధము', 'అరె ఏమైందీ.. ఒక మనసుకి రెక్కలొచ్చి ఎక్కడికో ఎగిరిందీ..', ఇలాంటి క్లాసిక్ సాంగ్స్ చిత్రీకరణ ప్రకృతి అంత రమణీయమైన మనసు.. ప్రేమపై ఆరాధనా భావంతో పాటు వాటిని తెరపై అద్భుతంగా ఆవిష్కరించే సున్నితత్వం ఉన్న దర్శకుడికే సాధ్యం. అటు తమిళ, ఇటు తెలుగు ప్రేక్షకులకు వాటిని అందించిన సృజనాత్మక దర్శకుడు భారతీరాజా. తమిళంలో అద్భుతమైన సినిమాలు తీసిన ఆయన.. తెలుగులోనూ తనదైన ముద్ర వేశారు. ప్రేక్షకులకు మర్చిపోలేని ఉత్తమ చిత్రాలను అందించారు.

హరి ప్రసాద్, సుహాసిని కీలక పాత్రల్లో 'కొత్త జీవితాలు' మూవీతో తెలుగులో తొలిసారి దర్శకత్వం చేపట్టిన ఆయన.. సుహాసినిని ఇక్కడి చిత్రసీమకు పరిచయం చేశారు. తమిళంలో ఘన విజయం సాధించిన 'పుదియ వార్పుగళ్' సినిమాకు ఇది రీమేక్. ఇక ఆ తర్వాత ఆయన తీసిన 'సీతాకోక చిలుక' ఎవర్‌గ్రీన్. మాస్ హీరోగా తిరుగులేని స్టార్‌డంతో ఉన్న చిరంజీవితో 'ఆరాధన' తీసి ఆయనలోని మంచి నటుడిని వెండితెరపై ఆవిష్కరించారు. సీనియర్ నటుడు కృష్ణతో 'జమదగ్ని' తీశారు.

### ఎవర్‌గ్రీన్ క్లాసిక్ 'సీతాకోక చిలుక'

80వ దశకంలో సినీ సంగీత ప్రియులను ఓ ఊపు ఊపేసిన సినిమాల్లో 'సీతాకోక చిలుక' స్పెషల్. కార్తీక్, అరుణ, శరత్‌బాబు, సిల్క్ స్మిత కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా ప్రేమకు సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. స్వచ్ఛమైన ప్రేమకు, కులం, మతం అడ్డుకావని చెబుతూ నాటి సామాజిక పరిస్థితులు, కట్టుబాట్లు దాటి ఓ ప్రేమ జంట ఎలాంటి నిర్ణయం తీసుకున్నదన్నది ఈ చిత్రం సారాంశం. తెలుగులో భారీ విజయాన్ని అందుకున్న ఈ మూవీ ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా జాతీయ అవార్డులను సైతం సొంతం చేసుకుంది.

### తెలుగులోకీ..

తమిళంలో భారతీరాజా తీసిన ఎన్నో సినిమాలు తెలుగులో రీమేక్ అయి, హిట్ కొట్టాయి. '16 వయతినిలే' తెలుగులో 'పదహారేళ్ల వయసు' పేరుతో రీమేక్ అయ్యింది. రాఘవేంద్రరావు దర్శకత్వంలో శ్రీదేవి, చంద్రమోహన్, మోహన్ బాబు కీలక పాత్రల్లో నటించారు. కమల్, శ్రీదేవి నటించిన 'సిగప్పు రోజక్కల్'.. 'ఎర్ర గులాబీలు'గా అనువాదమై, ఇక్కడా విజయం సాధించింది. 'కిళక్కే పోగుం రైల్'ను తెలుగులో బాపు దర్శకత్వంలో 'తూర్పు వెళ్ళే రైలు'గా తీశారు. శివాజీగణేశన్, రాధతో రూపొందించిన 'ముదల్ మారియాదై' తెలుగులో 'ఆత్మబంధువు'గా అలరించింది. 'మన్ వాసనై' చిత్రం తెలుగులో బాలకృష్ణ హీరోగా కోడిరామకృష్ణ తీసిన 'మంగమ్మగారి మనవడు'గా, శిష్యుడు భాగ్యరాజ్ అందించిన 'ఒరు కైదియన్ డైరీ' కథను తెలుగులో కమల్ 'ఖైదీ వేట'గా వచ్చి అలరించాయి. ఇదే కథను హిందీలో అమితాబ్ బచ్చన్ హీరోగా 'ఆఖరీ రాస్తా'గా తీసి, విజయం సాధించారు.

## నాపై చెరగని ముద్ర వేశారు..



దర్శకుడు భారతీరాజా తనపై చెరగని ముద్ర వేశారని మెగాస్టార్ చిరంజీవి సంతాపం వ్యక్తం చేశారు. దర్శకదిగ్గజం భారతీరాజా మృతికి నివాళులు అర్పిస్తూ, చిరంజీవి చేసిన పోస్ట్ వైరల్ అయింది. 'ఆరాధన' సినిమాలో భారతీరాజా దర్శకత్వంలో 'పులిరాజు'గా నటించే అదృష్టం తనకు దక్కిందని, ఆయన తనపై చెరగని ముద్ర వేశారని చిరంజీవి పేర్కొన్నారు. దర్శకనటుడు భారతీరాజా (84) బుధవారం ఉదయం అనారోగ్య సమస్యలతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన దర్శకత్వంలో సినిమా చేసిన చిరంజీవి.. ఎక్స్ వేదికగా తన సంతాపాన్ని తెలియజేశారు.

"భారతీయ సినిమా, గొప్ప కథకులలో ఒకరైన భారతీరాజాను కోల్పోయింది. గ్రామీణ మట్టి సువాసనలను, మానవ సంబంధాల అందాలను, ప్రేమలోని అమాయకత్వాన్ని, సామాన్య ప్రజల భావోద్వేగాలను ఆయన ఎప్పటికీ నిలిచిపోయే సినిమా కవిత్వంగా మార్చారు. ఆయన చిత్రాలు కోట్లాది మంది హృదయాలను తాకాయి. ఇంకా ఎంతో మంది సినీ దర్శకుల తరాలకు స్ఫూర్తిగా నిలిచాయి. ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ, పలు జాతీయ చలనచిత్ర అవార్డుల గ్రహీత అయిన భారతీరాజా.. భారతీయ సినిమాకు అందించిన సహకారం వెలకట్టలేనిది".. అని చిరంజీవి పేర్కొన్నారు.

## బాలయ్య తర్వాతి సినిమాలు వీరితోనేనా?



అగ్ర నటుడు, నటసింహం బాలకృష్ణ తదుపరి చిత్రాలపై కొంత స్పష్టత వచ్చింది. ఆయన కోసం దర్శకులు వివేక్ ఆత్రేయ, విజయ్ కనకమేడల కథలు సిద్ధం చేస్తున్నారని, త్వరలోనే ఆ ప్రాజెక్టులు పట్టాలెక్కే అవకాశాలున్నాయని సినీ వర్గాల్లో కొంతకాలంగా వినిపిస్తోంది. అయితే, ఇప్పుడు ఆ డైరెక్టర్లే బుధవారం బాలకృష్ణతో వేర్వేరుగా కలిసి దిగిన ఫొటోలను పంచుకోవడంతో వీరితో సినిమాలు ఖాయమని అభిమానుల్లో భావిస్తున్నారు. బాలయ్య పుట్టినరోజు సందర్భంగా.. ఈ ఇద్దరూ వేరువేరుగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంబంధిత ఫొటోలను షేర్ చేస్తూ.. బాలయ్యపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ఫొటోలతోనే తమ సినిమాలపై ఓ క్లారిటీ ఇచ్చినట్లుగా అభిమానులు భావిస్తున్నారు. 'బ్రోచేవారెవరురా', 'సరిపోదా శనివారం', తదితర చిత్రాలతో మెప్పించిన డైరెక్టర్ వివేక్ ఆత్రేయ... 'నాంది', 'భైరవం లాంటి సినిమాలు రూపొందించిన దర్శకుడు విజయ్ కనకమేడల ఈ సారి తమ హీరోను ఎంత కొత్తగా చూపిస్తారో అని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మాస్ యాక్షన్ డ్రామా చేస్తున్న బాలయ్య, వెంటనే కొరటాల శివ దర్శకత్వంలో ఒక పవర్‌ఫుల్ సినిమా చేయనున్నారు.